RNI-TELTEL/2017/72695

20 ఆగస్టు 2023

# శుభ తెలంగాణ

ఆదివారం | మేడ్చల్

ఎడిటర్: చంద్రశేఖర్

సంపుటి : 6, సంచిక :166

వెల:3 రూ/-

www.subhatelangana.in

Published From Medchal, Circulated at Jagtial, Jangaon, Jayashankar, Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri, Bhuvanagiri.

## హైదరాబాద్‌లో అల్లర్లకు కొందరు కుట్ర

### అందుకు కొందరు ప్రయత్నం చేస్తుంద్రు

### ఇది ట్రైలర్ మాత్రమే.. అసలు సినిమా ముందుంది

### మూడోసారి కేసీఆరే ముఖ్యమంత్రి

### స్టీల్ బ్రిడ్జి ప్రారంభోత్సవంలో మంత్రి కేటీఆర్



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** హైదరాబాద్‌లో కొందరు అల్లర్లకు కుట్రలు చేస్తున్నారని మంత్రి కేటీఆర్ ఆరోపించారు. ఒకప్పుడు హైదరాబాద్‌లో ఏడాదికి పది రోజులు కర్ఫ్యూ ఉండేదని, ఇప్పుడా పరిస్థితి లేదన్నారు. కొందరు కులాలు, మతాల పేరుతో రాజధాని నగరంలో అల్లర్లకు కుట్రలు చేస్తున్నారని అన్నారు. ఇందిరా పార్క్ – వీఎస్టీ స్టీల్ బ్రిడ్జిని మంత్రి కేటీఆర్ ఇవాళ(ఆగస్టు 19న) ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్టీల్ బ్రిడ్జి ఏర్పాటుతో దశాబ్దపు కల నెరవేరిందన్నారు. ఈ బ్రిడ్జికి కార్మిక నాయకుడు, తెలంగాణ తొలి హోంమంత్రి నాయిని నర్సింహారెడ్డి పేరు పెట్టాలని ముఖ్యమంత్రి కేసీఆర్ సూచించారన్నారు. ఇందిరా పార్కును అంతర్జాతీయ ప్రమాణాలతో అభివృద్ధి చేయాలనే యోచిస్తున్నామని కేటీఆర్ చెప్పారు. కుల, మతాలతో సంబంధం లేకుండా పనిచేసేదే

వివరాలు 2లో..

## 35 సెగ్మెంట్లలో ఫ్లాష్ సర్వే!


### గజ్వేల్, కామారెడ్డి రెండు చోట్ల నుంచి కేసీఆర్ పోటీ!

### ప్రగతి భవన్ నుంచి ఫోన్ వచ్చిందా టికెట్ కట్

### పిలిపించి సిట్టింగులతో నేరుగా మాట్లాడుతున్న సీఎం

### భవిష్యత్తులో పదవులు ఇస్తామంటూ భరోసా

### వలసలకు బ్రేక్.. అసంతృప్తికి తావులేకుండా ప్లాన్



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** రాష్ట్రంలోని 35 సెగ్మెంట్లలో బీఆర్ఎస్ ఫ్లాష్ సర్వే చేయిస్తోంది. అభ్యర్థుల పేర్లు ముందుంచి.. వీళ్లలో ఎవరికి టికెట్ ఇవ్వవచ్చు..? ఎవరికి టికెట్ ఇస్తే గెలుస్తుంది అన్న రీతిలో సర్వే చేయిస్తోంది. ఈ నెల 21న శ్రావణ సోమవారం రోజున బీఆర్ఎస్ తొలి జాబితా విడుదల చేసే అవకాశం ఉందని ప్రచారం జరుగుతున్న ఈ తరుణంలో ఫ్లాష్ సర్వేకు అత్యంత ప్రాధాన్యం ఏర్పడింది. కొన్ని చోట్ల ముగ్గురు అభ్యర్థుల, మరికొన్ని చోట్ల ఇద్దరేసి అభ్యర్థుల్లో ఎవరైతే గెలుస్తారు..? అనే రీతిన సర్వే సాగుతోంది.
ఇదిలా ఉండగా ముఖ్యమంత్రి కేసీఆర్ ఈ సారి రెండు సెగ్మెంట్లలో పోటీ చేస్తారని సమాచారం. గజ్వేల్ తో పాటు కామారెడ్డిలోనూ కేసీఆర్ బరిలోకి దిగుతారని సమాచారం. అదే జరిగితే కామారెడ్డిలో సిట్టింగ్ ఎమ్మెల్యేగా ఉన్న గంప గోవర్ధన్ కు ఎమ్మెల్సీ లేదా ఇంకా ఏదైనా పదవి ఇచ్చే అవకాశం ఉందని తెలుస్తోంది. నియోజకవర్గాల్లో టికెట్ లు ఇవ్వలేని వారిని ప్రగతి భవన్ కు పిలిపించి సీఎం కేసీఆర్ నేరుగా మాట్లాడుతున్నారు. రాష్ట్రంలో రాజకీయ పరిస్థితిని వివరిస్తూ..

వివరాలు 2లో..

## విద్యార్థులను వెనక్కి పంపిన ఘటనపై సీఎం వైయస్ జగన్ ఆరా



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** అమెరికా నుంచి కొంత మంది తెలుగు విద్యార్థులను వెనక్కి పంపిన ఘటనపై ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్ రెడ్డి ఆరా తీశారు. విద్యార్థుల వివరాలు తెలుసుకుని త్వరితగతిన వారి సమస్యను పరిష్కరించాలని సీఎంవో అధికారులను ఆదేశించారు. 21 మంది భారతీయ విద్యార్థులను అమెరికా నుండి వెనక్కు పంపించిన ఘటన సంచలనం సృష్టించింది. వీరిలో తెలుగువారు కూడా ఉండటంతో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్ రెడ్డి ఈ ఉదంతంపై ఆరా తీశారు. విద్యార్థుల పూర్తి వివరాలతో పాటు పూర్తి సమాచారాన్ని సేకరించాలని సీఎంవో అధికారులను ఆదేశించారు. ఈ అంశంపై దృష్టి సారించాలని

వివరాలు 2లో..

## మీరు పెట్టే పోస్టులకు మీరే బాధ్యులు 'సామాజిక' బాధ్యతండీ..



### అవెంత వరకు వెళ్తాయో గుర్తెరగాలి

### పర్యవసానాలకు సిద్ధమవ్వాలి: సుప్రీం

**హైదరాబాద్(శుభ తెలంగాణ):** సోషల్ మీడియాదంలో ఇష్టం వచ్చినట్లు పోస్టులు పెట్టే వారు వాటి పర్యవసానాలకు కూడా సిద్ధంగా ఉండాలని సుప్రీంకోర్టు హెచ్చరించింది. తమ పోస్టులు ఎంత దూరం వెళ్లగలవు? ఎంత ప్రభావం చూపిస్తాయనే స్పృహ వాటిని పెట్టే ప్రతీ ఒక్కరికీ

వివరాలు 2లో..



## నారా లోకేశ్ రాకతో పోటెత్తిన ప్రకాశం బ్యారేజి...

### ఉమ్మడి గుంటూరు జిల్లాలో ముగిసిన యువగళం

### విజయవాడ వద్ద ఉమ్మడి కృష్ణా జిల్లాలో ప్రవేశం

### జనసంద్రంలా మారిన ప్రకాశం బ్యారేజి పరిసరాలు

### మిన్నంటిన టీడీపీ కార్యకర్తల కోలాహలం

**హైదరాబాద్(శుభ తెలంగాణ):** టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ చేపట్టిన యువగళం పాదయాత్ర ఉమ్మడి గుంటూరు జిల్లాలో పూర్తయింది. ఉమ్మడి గుంటూరు జిల్లా నేతలు ఈ సాయంత్రం యువగళం పాదయాత్రకు ప్రకాశం బ్యారేజి వద్ద వీడ్కోలు పలికారు. అనంతరం, ఉమ్మడి కృష్ణా జిల్లా టీడీపీ నేతలు ప్రకాశం బ్యారేజి వద్ద లోకేశ్ కు అపూర్వ స్వాగతం పలికారు. నేతలు, కార్యకర్తలు పసుపు, ఎరుపు రంగు బెలూన్లతో యువనేతను స్వాగతించారు. భారీగా తరలివచ్చిన జనంతో ప్రకాశం బ్యారేజి పరిసరాలు జనసంద్రంగా మారాయి. బాణాసంచా మోతలు, నినాదాలతో ప్రకాశం బ్యారేజి పరిసరాలు హోరెత్తాయి. అభిమానులు లోకేశ్ ను భారీ గజ మాలలు,

వివరాలు 2లో..

## ఉగాది తర్వాత ఆ సెలబ్రిటీ, చంద్రబాబు పరిస్థితి క్లోజ్..

### ప్రత్యేక హోదాను తాకట్టు పెట్టింది చంద్రబాబే

### ప్రభుత్వ భూమిలో ప్రభుత్వ నిర్మాణాలు జరిగితే నీకేంటి నొప్పి పవన్

### సంక్షేమం వైయస్ఆర్ పేటెంట్

### మంత్రి బొత్స సత్యనారాయణ

**హైదరాబాద్(శుభ తెలంగాణ):** ఉగాది తర్వాత సెలబ్రిటీ పవన్ కళ్యాణ్, చంద్రబాబు పరిస్థితి క్లోజ్.. ఈ ఆరు నెలలు మాత్రమే అరుపులు, కేకలు ఉంటాయంటూ మంత్రి బొత్స సత్యానారాయణ ఎద్దేవా చేశారు. రామోజీలా దోచుకుతినడం, పేదవారి రక్తం తాగే అలవాటు తనకు లేదని మండిపడ్డారు. గ్రోత్ సెంటర్ భూములపై రామోజీకి మంత్రి బొత్స సవాల్ విసిరారు. విశాఖలో మంత్రి బొత్స మీడియాతో మాట్లాడారు. పరిశ్రమలకు

వివరాలు 2లో..





## లడఖ్ లో ఘోర ప్రమాదం...

## 9 మంది ఆర్మీ జవాన్ల దుర్మరణం

### లోయలో పడిన సైనిక వాహనం

### లేహ్ జిల్లాలోని ఖేరీ పట్టణానికి సమీపంలో ఘటన

### సైనిక బలగాల కారు గారిసన్ నుంచి ఖేరీ వెళుతుండగా ప్రమాదం

**హైదరాబాద్(శుభ తెలంగాణ):** లడఖ్ లో నేడు ఘోర ప్రమాదం సంభవించింది. ఓ సైనిక వాహనం లోయలో పడిన ఘటనలో 9 మంది ఆర్మీ జవాన్లు మృతి చెందారు. మరికొందరు జవాన్లకు గాయాలయ్యాయి. లేహ్ జిల్లాలోని

వివరాలు 2లో..

# మీరు పెట్టే పోస్టులకు మీరే బాధ్యులు
# 'సామాజిక' బాధ్యతండీ..

- మొదటి పేజి తరువాయి

ఉండాలని వ్యాఖ్యానించింది. 2018లో మహిళా జర్నలిస్టుల పై ఫేస్‌బుక్‌లో అభ్యంతరకర పోస్టులు పెట్టిన తమిళనాడు మాజీ ఎమ్మెల్యే ఎస్‌వీ శేఖర్‌పై రాష్ట్ర వ్యాప్తంగా ఫిర్యాదులు రాగా, అప్పటి అన్నాడీఎంకే ప్రభుత్వం క్రిమినల్ చర్యలకు ఉపక్రమించింది. అన్నాడీఎంకే మిత్రపక్షం బీజేపీకి చెందిన శేఖర్ ఆ పోస్టును కొద్ది గంటల్లోనే తొలగించి బేషరతుగా క్షమాపణలు చెప్పారు. కేసులు కొనసాగడంతో వాటిని కొట్టేయాలని కోరుతూ హైకోర్టును ఆశ్రయించారు. హైకోర్టు ఆయనకు వ్యతిరేకంగా తీర్పు ఇవ్వగా, సుప్రీంకోర్టుకు వచ్చారు. సుప్రీంకోర్టు కూడా హైకోర్టునే సమర్థించింది. పోస్టు పెట్టిన రోజు శేఖర్ కంట్లో మందు వేసుకున్నారని, పోస్టు చేసిన కంటెంట్‌లోని ప్రతీ అంశాన్ని ఆయన క్షుణ్ణంగా చదవలేదని న్యాయవాది చేసిన వాదనను సుప్రీంకోర్టు తోసిపుచ్చింది. తీర్పు సందర్భంగా జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ పీకే మిశ్రాలతో కూడిన సుప్రీం ధర్మాసనం పలు కీలక వ్యాఖ్యలు చేసింది. సోషల్ మీడియా వాడేవారు తాము పోస్టు చేస్తున్న కంటెంట్ ఏంటనే స్పృహ కలిగి ఉండాలని సూచించింది. ఒక అంశాన్ని సోషల్ మీడియాలో పోస్టు చేస్తున్నపుడే దాని ద్వారా తలెత్తే విపరిణామాలకు బాధ్యత వహించేందుకు సిద్ధంగా ఉండాలని స్పష్టం చేసింది. సోషల్ మీడియా పోస్టు వదిలిన బాణంతో సమానమని, ఒకసారి పోస్టు చేశాక జరిగే నష్టాన్ని నివారించడం సాధ్యం కాదని చెప్పింది.

**ఎఫ్‌ఐఆర్ పబ్లిక్ డాక్యుమెంటే**

ఎవిడెన్స్ యాక్ట్‌లోని సెక్షన్ 74 ప్రకారం ఎఫ్‌ఐఆర్ పబ్లిక్ డాక్యుమెంటేనని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. గాయపడిన వ్యక్తి నుంచి ఎఫ్‌ఐఆర్‌గా నమోదు చేసిన వాంగ్మూలాన్ని మరణ వాంగ్మూలంగా పరిగణించవచ్చునని పేర్కొంది. జంట హత్యల కేసులో బిహార్‌కు చెందిన ఆర్జేడీ మాజీ ఎంపీ ప్రభునాథ్ సింగ్‌ను దోషిగా ప్రకటిస్తూ సుప్రీం కోర్టు ధర్మాసనం ఈ వ్యాఖ్యలు చేసింది.

**స.హ.చట్టంపై పర్యవేక్షణ**

అధికారులకు బాధ్యతలను నిర్దేశించిన సమాచార హక్కు చట్టం (ఆర్టీఐ)లోని సెక్షన్-4 సక్రమంగా అమలయ్యేలా చూడాలని కేంద్ర సమాచార కమిషన్, అన్ని రాష్ట్రాల సమాచార కమిషన్లను సుప్రీంకోర్టు ఆదేశించింది. కాగా, స్త్రీ, పురుషులు దీర్ఘకాలం పాటు సహజీవనం చేస్తే వారు వివాహం చేసుకున్నట్టుగా చట్టం అభిప్రాయపడుతుందని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. బలమైన సాక్ష్యాలు ఉంటే తప్ప దీన్ని తిరస్కరించలేరని తెలిపింది. ఈ బంధం బలహీనపడినప్పుడు కూడా దాన్ని గుర్తించకుండా ఉండలేదని పేర్కొంది.

**దేశంలో 'రోమియో-జూలియట్' చట్టం సాధ్యమేనా**

దేశంలో 'రోమియో-జూలియట్' చట్టాన్ని అమలు చేయవచ్చా అని కేంద్ర ప్రభుత్వాన్ని సుప్రీంకోర్టు ప్రశ్నించింది. ప్రస్తుత చట్టాల ప్రకారం 18 ఏళ్లలోపు వయసు ఉన్న బాలికలు, 18 ఏళ్లు దాటిన బాలురు పరస్పర అంగీకారంతో శృంగారంలో పాల్గొన్నా దాన్ని క్రిమినల్ నేరంగా పరిగణిస్తున్నారు. అత్యాచార నేరం కింద బాలుడ్ని అరెస్టు చేస్తున్నారు. అయితే ఈవయసు ఉన్నవారు పరస్పర సమ్మతితో శారీరక సబంధం పెట్టుకుంటే దాన్ని నేరంగా పరిగణించకూడదంటూ చాలా దేశాలు రోమియో-జూలియట్ చట్టాన్ని తీసుకొచ్చాయి. శృంగారంలో పాల్గొన్న బాలుడ్ని అరెస్టు చేయకుండా రక్షణ కల్పించాయి. ఇదే చట్టాన్ని దేశంలో అమలు చేయాలని కోరుతూ న్యాయవాది హర్ష్ విభోర్ సింఘాల్ దాఖలు చేసిన పిటిషన్‌పై సుప్రీంకోర్టు విచారణ చేపట్టింది. 16-18 ఏళ్ల బాలికలతో 16-19 ఏళ్ల బా లురు పరస్పర అంగీకారంతో సంబంధం పెట్టుకోవడాన్ని నేరంగా పరిగణించకూడదని పిటిషనర్ కోరారు.

# ఉగాది తర్వాత ఆ సెలబ్రిటీ, చంద్రబాబు పరిస్థితి క్లోజ్..

- మొదటి పేజి తరువాయి

ప్రభుత్వం రాయితీల మీద భూమి ఇస్తుందన్నారు. గ్రోత్ సెంటర్ ద్వారా ఇథనాల్ ఫ్యాక్టరీ నిర్మాణం జరుగుతుంది. కావాలంటే మాకు ఇచ్చిన భూములు అదే రేటుకు రామోజీకి ఇస్తాం.రామోజీ అక్కడే పరిశ్రమ స్థాపించాలి. గ్రోత్ సెంటర్ భూములకు 2018లో జీవో ఇచ్చింది టీడీపీ ప్రభుత్వమే. వినేవాడు ఉంటే చంద్రబాబు ఏమైనా చెప్తారు అంటూ మంత్రి బొత్స మండిపడ్డారు.సీఎం వైయస్ జగన్ రాష్ట్రంలో సంక్షేమ పాలన అందిస్తున్నారు. ప్రజల జీవన ప్రమాణాలు పెంచడానికి సీఎం కృషి చేస్తున్నారన్నారు. చంద్రబాబులా దళారులను పెట్టి దోచుకోలేదన్నారు. ముగ్గురు ముదు దిక్కులు తిరిగి ప్రభుత్వంపై అక్కసు వెళ్లగక్కుతున్నారని.. చంద్రబాబు, పవన్, లోకేష్ ఎందుకు సహనం కోల్పోతున్నారంటూ మంత్రి ప్రశ్నించారు.ప్రత్యేక హోదాను ప్యాకేజీ కోసం తాకట్టు పెట్టింది చంద్రబాబే.. ప్రత్యేక హోదా రాష్ట్రానికి కావాలి. హోదాను మేము తాకట్టు పెట్టలేదు.. మీలాగా స్వీట్స్ పంచుకోలేదు. రైతుల ఆత్మహత్యలు మీ హయాంలో జరగలేదా చంద్రబాబు. ఎదుట వారు ఏమనుకుంటారనే సిగ్గు కూడా చంద్రబాబుకు లేదు. చంద్రబాబు పాలన ఏమీ బాగుందో పవన్ చెప్పాలి. పచ్చకామెర్లు వాడికి లోకమంతా పచ్చగా కనిపిస్తుంది అంటూ మంత్రి బొత్స దుయ్యబట్టారు.

చంద్రబాబు, ఆయన కుమారుడు, ఒక సెలబ్రిటీ రాష్ట్రం అంతా తిరుగుతూ మా ప్రభుత్వం మీద, ముఖ్యమంత్రిపైన అసహనం ప్రదర్శిస్తున్నారు.. 40 ఏళ్ల ఇండస్ట్రీ అని చెప్పుకునే చంద్రబాబు ఇంగితజ్ఞానం ఏమైంది? అని ప్రశ్నించారు. ప్రజలు తరిమికొడితే హైదరాబాద్ లో కాపురం ఉంటూ ఏపీలో రాజకీయాలు చేస్తున్నారు అన్నారు. ఇక, ప్రత్యేక హోదాను తాకట్టు పెట్టింది చంద్రబాబే అని విమర్శించిన ఆయన.. ఇప్పుడు సిగ్గులేకుండా మాట్లాడుతున్నారంటూ ఫైర్ అయ్యారు.రైతుల ఆత్మహత్యలు చంద్రబాబు హయాంలోనే జరగలేదా..? చరిత్ర తిరగేస్తే తెలుస్తుంది అని సూచించారు బొత్స.. సెల్ ఫోన్ నేను కనిపెట్టానని చెప్పుకోవడానికి కనీసం సిగ్గుపడడం లేదా? అని ఎద్దేవా చేశారు. అసలు లోకేష్ లెక్కల్లో మనిషే కాదన్న బొత్స.. సెలబ్రిటీ (పవన్ కల్యాణ్)కి టీడీపీ పాలన నచ్చడం అంటే పచ్చకామెర్ల వాళ్ళకు లోకం పచ్చగా కనిపించినట్టే అని సెటైర్లు వేశారు. టీడీపీ హయాంలో దోపిడీ.. పెత్తందారి వ్యవస్థ కనిపించలేదా.. ఋషికొండలో ప్రభుత్వ భవనాల నిర్మాణం జరుగుతుందని ఏడాది క్రితమే చెప్పానని గుర్తుచేశారు. ప్రభుత్వ భూమిలో ప్రభుత్వ నిర్మాణాలు జరిగితే నీకేంటి నొప్పి.. అని మండిపడ్డ ఆయన.. అందుకే ప్రజలు నిన్ను హర్షించడం లేదన్నారు. వైయస్ఆర్‌సీపీ ప్రభుత్వాన్ని దించేస్తానంటున్నారు.. అది ఎందుకో.. దాని వెనుక ఉన్న ప్రణాళికలు ఏంటో సెలబ్రిటీ చెప్పాలని డిమాండ్ చేశారు.

సంక్షేమం వైయస్ఆర్ పేటెంట్.. దాని మీద వైయస్ఆర్ సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందన్నారు మంత్రి బొత్స.. ఉగాది తర్వాత సెలబ్రిటీ, చంద్రబాబు పరిస్థితి క్లోజ్ అవుతుందని జోస్యం చెప్పిన ఆయన.. ఈ ఆరునెలల కాలమే అరుపులు, కేకలు ఉంటాయన్నారు. 40 ఏళ్ల ఇండస్ట్రీకి 4 ఏళ్ల పాలనకి తేడా సున్నా మాత్రమే.. మేం చేసిన మంచి పనులు 100 చెప్పగలుగుతాం.. మీరు ఏం చేశారు? అని ప్రశ్నించారు. రాజధానిలో 30 వేల కోట్ల భూములు కొనేశారని మాట్లాడడానికి అది నాలుకా, తాటిమట్టా అంటు ఫైర్ అయ్యారు. ఇక, తెలంగాణలో దోపిడీకి చంద్రబాబు కారకుడన్న ఆయన.. సైకిల్ పై కాలేజ్ కు వెళ్లిన చంద్రబాబు ఆస్తులు ఎంత..? స్కూటర్ మీద వెళ్లిన బొత్స ఆస్తులు విలువ ఎంత..?.. నక్కకి.. నాగలోకానికి ఉన్నంత తేడా ఉంది..! అవన్నీ ఎక్కడి నుంచి వచ్చాయో చంద్రబాబు చెప్పగలరా..? అంటూ సవాల్ విసిరారు మంత్రి బొత్స సత్యనారాయణ.

# 35 సెగ్మెంట్లలో ఫ్లాష్ సర్వే!

- మొదటి పేజి తరువాయి

ప్రస్తుతానికి టికెట్ ఇవ్వలేమని భవిష్యత్ లో పదవులు ఇస్తామంటూ భరోసా ఇస్తున్నారు. 22 సెగ్మెంట్ల పేర్లు బయటికి రాగా మరో 13 నియోజకవర్గాల్లోనూ ఫ్లాష్ సర్వేజరుగుతోందని సమాచారం. ఆ నియోజకవర్గాలు ఏవి..? అనేది ఇప్పుడు బీఆర్‌ఎస్ వర్గాల్లో ఉత్కంఠగా మారింది. అందులో తమ నియోజకవర్గమేమైనా ఉందా..? అంటూ పలువురు నేతలు ఆరా తీస్తున్నారు.

నియోజకవర్గాల వారీగా పరిశీలనలో ఉన్న పేర్లు

1.జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్ రావు/ఢిల్లీ వసంత్
2. కొత్త గూడెం వనమా వెంకటేశ్వరరావు/గడల శ్రీనివాసరావు
3. భద్రాచలం తెల్లం వెంకట్రావు/ లెఫ్ట్ పార్టీలు
4. వైరా రాములు నాయక్/ మదన్ లాల్
5. కోదాడ బొల్లం మల్లయ్య యాదవ్/యుగంధర్ రావు
6. నాగార్జున సాగర్ భగత్/ కోటి రెడ్డి/ కంచర్ల శేఖర్ రెడ్డి
7. మునుగోడు సీపీఐ/కుసుకుంట్ల/గుత్తా అమిత్/కంచర్ల కృష్ణా రెడ్డి
8. కల్వకుర్తి జైపాల్ యాదవ్/ కసిరెడ్డి
9. తాండూర్ పైలెట్ రోహిత్ రెడ్డి/ మహేందర్ రెడ్డి
10. ఉప్పల్ బేతి సుభాష్ రెడ్డి / బండారు లక్ష్మా రెడ్డి / బొంతు రామ్మోహన్
11. శేరిలింగంపల్లి అరికెపూడి గాంధీ/ బండి రమేశ్?
12. అంబర్ పేట కాలేరు వెంకటేశ్/ ఎడ్ల సుధాకర్ రెడ్డి / దూసరి శ్రీనివాస్ గౌడ్
13. పెద్దపల్లి దాసరి మనోహర్ రెడ్డి/ నల్ల మనో హర్ రెడ్డి
14. ఖానాపూర్ రేఖా నాయక్/ జాన్సన్
15. సంగారెడ్డి జగ్గారెడ్డి/చింతా ప్రభాకర్
16.పటాన్ చెరు గూడెం మహిపాల్ రెడ్డి / నీలం మధు
17. నర్సపూర్ మదన్ రెడ్డి / సునీత లక్ష్మారెడ్డి
18. స్టేషన్ ఘన్ పూర్ కడియం/ రాజయ్య
19.వరంగల్ ఈస్ట్ నరేందర్ /గుండు సుధారాణి/వద్ది రాజు
20. జనగాం ఎమ్మెల్యే ముత్తిరెడ్డి/ పల్లా రాజేశ్వర్ రెడ్డి
21. ములుగు నాగ జ్యోతి
22. రామ గుండం కోరుకంటి చందర్/ కౌశిక్ హరి

# విద్యార్థులను వెనక్కి పంపిన ఘటనపై సీఎం వైయస్ జగన్ ఆరా

- మొదటి పేజి తరువాయి

చెబుతూనే అవసరమైతే విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖతో సంప్రదింపులు కూడా జరపాలని సీఎంవో అధికారులకు సూచించారు. ఎన్నోఆశలతో ఉన్నత విద్య నిమిత్తం అమెరి కా చేరుకున్న తాము అన్ని డాక్యుమెంట్లను సమర్పించా మన్నారు విద్యార్థులు. ఇమ్మిగ్రేషన్ అధికారులు వారి పత్రా లను తనిఖీ చేసి, కొద్దిసేపు విచారించాక కారణం చెప్పకుం డానే వారిని వెనక్కి పంపించేశారు. వారిలో అత్యధికులు అట్లాంటా, చికాగో, శాన్ ఫ్రాన్సిస్కో విమానాశ్రయాలలో దిగారు.

# హైదరాబాద్‌లో అల్లర్లకు కొందరు కుట్ర

- మొదటి పేజి తరువాయి

బీఆర్ఎస్ ప్రభుత్వమని స్పష్టం చేశారు.

50 ఏండ్లు అధికారంలో ఉన్నా కొందరు దుర్మార్గులు హైదరాబాద్?లో అల్లర్లకు కుట్రలు పన్నుతున్నారని ఆరోపించారు.ఇది వారికి ట్రైలర్ మాత్రమేనని, అసలు సినిమా ముందుందని చెప్పారు. సినిమా అంటే ఆర్టీసీ క్రాస్ రోడ్డు వద్ద నడిచేది కాదని, 2023లో అధికారంలోకి వచ్చి అసలైన సినిమా చూపిస్తామని చెప్పారు. కేసీఆర్ మూడో సారి ముఖ్యమంత్రి కాబోతున్నారని కేటీఆర్ ధీమా వ్యక్తం చేశారు.

# లడఖ్ లో ఘోర ప్రమాదం... 9 మంది ఆర్మీ జవాన్ల దుర్మరణం

- మొదటి పేజి తరువాయి

ఖేరీ పట్టణానికి సమీపంలో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. ప్రమాదంపై సమాచారం అందుకున్న అధికారులు వెంటనే ఘటనా స్థలికి చేరుకుని సహాయక చర్యలు ప్రారంభించారు. సాయంత్రం 6.30 గంటల సమయంలో ఈ ప్రమాదం జరిగింది. సైనిక బలగాల కారు గారిసన్ ప్రాంతం నుంచి ఖేరీ తరలి వెళుతుండగా అదుపుతప్పి, లోతైన లోయలోకి పడిపోయిందని అధికారులు వెల్లడించారు.

# నారా లోకేశ్ రాకతో పోటెత్తిన ప్రకాశం బ్యారేజి...

- మొదటి పేజి తరువాయి

పూల వర్షంతో ముంచెత్తారు.

కాగా, కొండవీటి వాగు వద్ద లోకేశ్ కు బోట్ అసోసియేషన్ ప్రతినిధులు ఘన స్వాగతం పలికారు. వైసీపీ ప్రభుత్వంలో తాము నష్టపోయిన తీరును వివరిస్తూ బోట్ అసోసియేషన్ ప్రతినిధులు గజమాల ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, తెలుగుదేశం ప్రభుత్వం వచ్చి తమకు పూర్వవైభవం తీసుకురావాలని ఆకాంక్షించారు. తమకు పూర్వవైభవం తీసుకొచ్చే చర్యలు తీసుకోవాలంటూ కృష్ణా నదిలో పడవలతో ప్రదర్శన ఏర్పాటు చేశారు. వైసీపీ ప్రభుత్వ నిర్వాకం వల్ల వేలాది కుటుంబాలు రోడ్డున పడ్డాయని ఆవేదన వెలిబుచ్చారు.

# ఉస్మానియా యూనివర్సిటీ ఉద్యమ కెరటం బోయిన్ పల్లి సత్యవతి కి ఓయూ డాక్టరేట్...



**సామాజిగూడా ప్రెస్ క్లబ్, ఆగస్టు19,(శుభ తెలంగాణ)**ప్రపంచ పర్యావరణ పరిరక్షణ సమితి జాతీయ అధ్యక్షులు డాక్టర్.భద్ర అధ్వర్యంలో ఘన సన్మాన కార్యక్రమం సామాజిగూడా ప్రెస్ క్లబ్ లో నిర్వహించారు

ఈ కాయక్రమంలో ప్రో కాశిం, ప్రో కొండా నాగేశ్వర్ రావు, పాటల పూదోట ఏపురి సోమన్న పాల్గొని ప్రసంగించారు.మలిదశ తెలంగాణ ఉద్యమ కారిణి, పిడిఎస్ యు విద్యార్థి సంఘం రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు బోయిన్ పల్లి సత్యవతి ఆంగ్ల సాహిత్యంలో ఉస్మానియా యూనివర్సిటీ నుండి డాక్టరేట్ ను పొందడం అభినందనీయమని అన్నారు. ప్రో కాశీం మాట్లాడుతూ వెనకబడిన పాలమూరు జిల్లా నుండి ఉస్మానియా యూనివర్శిటీ వరకు వచ్చి విప్లవ విద్యార్థి సంఘం లో పని చేయడం సమాజం కోసం పాటూ పడడం,ఆదర్శ మైన జీవితంను కొనసాగించాడం గొప్ప విషయంగా చెప్పుకోవాలన్నారు జార్జ్ రెడ్డి జంపాలా ప్రసాద్ వారసత్వ%శీ%లో నిజాయితీగా పని చేసింది సత్యా అన్నారు.ఈ దేశంలో సావిత్రీ బాయ్ పులే టీచర్ అవ్వక పోయిఉంటే మహిళకు అవకాశాలు వచ్చేవి కావు అన్నారు. ఈ సందర్భంగా భారత రాజ్యాంగం పుస్తకాన్ని ఆమెకి బహుమతిగా ఇచ్చారు.డాక్టర్ కొండా నాగేశ్వర్ రావు మాట్లాడుతూ మలిదశ తెలంగాణ ఉద్యమంలో సత్య అత్యంత క్రియాశీలక పాత్ర పోషిందని వేలాది సదస్సుల్లో పాల్గొని విద్యార్థులను,ప్రజలను చైతన్య పరిచి వారిని తెలంగాణ ఉద్యమంలో భాగస్వాములను చేశారనీ అన్నారు.ఉస్మానియా యూనివర్సిటీ వేదికగా తెలంగాణ రాష్ట్రం వచ్చేదాకా అలుపెరుగని పోరాటం చేసి రాష్ట్ర సాధనలో భాగము అయ్యింది అన్నారు.ఈ క్రమంలోనే సత్య అనేక కేసులు,నిర్బంధాలు ఎదురు కున్న ఎక్కడ వెనక అడుగు వేయక ముందు ఉంది అన్నారు. ఎన్ని ఉద్యమాలు చేసిన చదువును నిర్లక్ష్యం చేయకుండా డాక్టరేటు పొందడం గొప్ప విషయంగా కొనియాడారు.పాటల పూదోట ఎపూరి సోమన్న గారూ మాట్లాడుతు మంచి విలువలతో కూడిన రాజకీయాలను చేసి ప్రజలకి అతి దగ్గరగా అయిన సత్యా గౌతంలకు శుభ అభివందనం అన్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గణేష్ నాయక్, పిడిఎస్ యు రాష్ట్ర అధ్యక్షుడు మహేష్,బోయా హక్కుల పోరాట సమితి అధ్యక్షుడు గోపి, సావిత్రీ బాయ్ పులే ఫౌండేషన్ కార్యదర్శి పరమేశ్వరి, విజయ హేల్త్ ఫుడ్ ఎండీ విజయ,ఉస్మానియ యూనివర్శిటీ పరిశోధక విద్యార్థులు తిరుపతి, విష్ణు, రమణ ఆంజనేయులు, శ్రీనివాసు, ముత్యం,రాము, ప్రశాంత్, రాజేష్ వైస్సార్ టీ పీ ముషీరాబాద్ కో ఆర్డినేటర్. ఆకుల ప్రవీణ్ మరియు సత్యవతీ తండ్రి రంగారావు , కుటుంబ సభ్యులు, స్నేహితులు ఉద్యమకారులు, వివిధ ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# అంజనేయ స్వామి, ముత్యాలమ్మ, బొడ్రాయి విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొన్న ఇల్లందు ఎమ్మెల్యే

**టేకులపల్లి ఆగస్టు 19 శుభ తెలంగాణ :**టేకులపల్లి మండలం కోయగూడెం గ్రామపంచాయతీ హనుమ తండా గ్రామంలో అభయంజనేయ స్వామి, ముత్యాలమ్మ,బొడ్రాయి విగ్రహ ప్రతిష్ట, మహోత్సవంలో పాల్గొన్న ఇల్లందు ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ హరిసింగ్ నాయక్ దంపతులు

ఈ సందర్భంగాఎమ్మెల్యే హరిప్రియ మాట్లాడుతూ శ్రావణమాసంలో


ఆంజనేయస్వామి ముత్యాలమ్మ, బొడ్రాయి విగ్రహ ప్రతిష్ట లో పాల్గొనడం చాలా సంతోషంగా ఉండదని. ఆ దేవుడు నాకు కలిగించి అదృష్టం ఆశీస్సులు గా భావించడం జరుగుతుందని తెలిపారు దేవుడి ఆశీస్సులుతో ఈ గ్రామంలోని రైతులు, ప్రజలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలి ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని అన్నారు గ్రామాలలో దేవాలయాలు ఉండడం వల్ల ప్రజలు భక్తి శ్రద్ధలతో దేవుని పూజించడం వల్ల శాంతి సమాధానాలు దొరుకుతాయి అన్నారు.. ఆ దైవ అనుగ్రహం తో రాష్ట్రం, ఇల్లందు నియోజకవర్గం అభివృద్ధి చెందాలని మనస్పూర్తిగా కోరుకుంటున్నాను అన్నారు

ఈ కార్యక్రమంలో టేకులపల్లి బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బొమ్మెర్ల వరప్రసాద్, ప్రధాన కార్యదర్శి బోడ



బాలు నాయక్, జిల్లా నాయకులు బానోత్ రామా నాయక్, ఉపాధ్యక్షులు చీమల సత్యనారాయణ, మండల అధికార ప్రతినిధి బానోత్ కిషన్ నాయక్, నాయకులు బర్మావత్ లాల్ సింగ్ ,దళపతి శ్రీనివాస్, బర్మావత్ శివకృష్ణ, జాల మురళి, బానోత్ రవి, గుగులోతు కృష్ణ, బానోతు నాగేందర్, బానోత్ రవీందర్, ఉండేటి బసవయ్య, కుమ్మరి గురవయ్య, కుమ్మరి కిరణ్, తదితరులు పాల్గొన్నారు

## పోరాటయోధుడు, సర్దార్ సర్వాయిపాపన్న గౌడ్ కాంస్య విగ్రహ ఆవిష్కరణ





**శుభ తెలంగాణ :** గౌడ్ సంఘం శేరిలింగంపల్లి కమిటీ ఆధ్వర్యంలో ఈరోజు మియాపూర్ ఆల్విన్ చౌరస్తాలో బహుజన రాజ్యం కోసం బరి తెగించి పరితపించిన, మొగులాయి దౌర్జన్యాలను ఎదిరించి, తెలంగాణ ప్రాంతాన్ని కాపాడిన తెలంగాణ తొలి బహుజన రాజ్యాధికార పోరాటయోధుడు, వీరుడు శ్రీ శ్రీశ్రీ సర్దార్ సర్వాయిపాపన్న గౌడ్ కాంస్య విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి సబ్బండ వర్గాల ప్రజలతో పాటు, బహుజన లెఫ్ట్ ఫ్రంట్ %దీూఖీ% తెలంగాణ రాష్ట్ర చైర్మన్ నల్ల సూర్య ప్రకాష్ గారు, %దీశ్రీఖీ% శేర్లింగంపల్లి నియోజకవర్గం కన్వీనర్ పల్లె మురళి%వీజూ×(ఖ%)గ్రేటర్ హైదరాబాద్ కార్యదర్శి మైదం శెట్టి రమేష్, సహాయ కార్యదర్శి తుడుం అనిల్ కుమార్, కార్యదర్శి వర్గ సభ్యురాలు అంగడి పుష్ప మియాపూర్ డివిజన్ కార్యదర్శి ఇస్లావత్ దశరథ్ నాయక్, డివిజన్ నాయకురాలు వల్లెపు అనిత, డివిజన్ నాయకులు శంకర్ గౌడ్ లు పాల్గొన్నారు

## విజయవంతం గా మీల్స్ ఆన్ వీల్స్ ఉచిత అల్పాహార వితరణ

• సహకరించిన దాతలకు ధన్యవాదాలు:జైన రమేష్





**జనగామ టౌన్ శుభ తెలంగాణ :**జనగామ లోని చంపక్ హిల్స్ మాతా శిశు సంక్షేమ కేంద్రం నందు లయన్స్ జిల్లా 320 ఎఫ్ లోని రీజియన్ 6,7 సారథ్యంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించే మీల్స్ ఆన్ వీల్స్ ఉచిత అల్పాహార వితరణ కార్యక్రమం శనివారం తో 50 రోజులకు చేరిందని,ఇది ఎంతో గర్వించదగ్గ విషయం మరియు ఎంతో ఆనందించవలసిన కార్యక్రమం అని లయన్స్ క్లబ్ కో ఆర్డినేటర్, జోన్ ఛైర్మన్ జైన రమేష్ అన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ కార్యక్రమం ఇంత దిగ్విజయం గా కొనసాగడానికి సహకరించిన అందరు దాతలకు లయన్స్ పెద్దలకు గౌరవ సభ్యులకు నాన్ లయన్స్ సభ్యులకు అందరికీ పేరు పేరున నా యొక్క హృదయ పూర్వక ధన్యవాదాలు మరియు నమస్కారాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా గవర్నర్ ఎన్.వెంకటేశ్వర రావు 20 రోజుల పాటు దాత, జూలై మాసం లో 19 మంది,ఆగస్ట్ లో 26 మంది దాతలు గా వారి దాతృత్వం ని చాటుకున్నారని అన్నారు.వీరి అందరి సహకారంతోరూ. 2,25,000 తో సుమారు 15000 మందికి అల్పాహార వితరణ చేయడం గర్వించదగ్గ విషయంమరియు ఈ కార్యక్రమం వలన మాతా శిశు సంక్షేమ కేంద్రం నందు లబ్ది పొందిన వారు అందరూ వారి యొక్క హృదయ స్పందనలను దీవెనలను అందించడం చాలా ముఖ్యమైన అంశం అని,ఇదంతా మీరు అందరూ ఐక్యంగా కలిసి చేసిన గొప్ప మహత్కార్యం అని కొనియాడారు.ఇలాగే ఎప్పటికీ ఈ కార్యక్రమాన్ని మీరు అందరూ ప్రోత్సహించి ముందు వుండి నడిపించాలని ప్రతి ఒక్కరిని అభ్యర్తించారు.ఈ కార్యక్రమం ను ఇంత దిగ్విజయం చేసిన మన రీజియన్ చైర్మన్ కె.రాజశేఖర్ రెడ్డి,రాపాక విజయ్,రెండు రీజియన్ లోని వివిధ క్లబ్బుల రథసారదులు,గౌరవ సభ్యులు అందరికీ పేరు పేరున నా యొక్క కృతజ్ఞతాభివందనాలు తెలిపారు.

## డివైడర్ పనులకు శంకుస్థాపన



**టేకులపల్లి ఆగస్టు 19 శుభ తెలంగాణ :** టేకులపల్లి మండల కేంద్రంలోని రేకుల తండా నుంచి దాస్ తండ వరకు సి ఎస్ ఆర్ నిధుల నుంచి 2 కోట్ల అంచనా వ్యయంతో డివైడింగ్ నిర్మాణం పనుల కొరకు శంకుస్థాపన చేసిన ఇల్లందు ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ నాయక్ ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల నాయకులు చీమల సత్యనారాయణ బోడ బాలు సర్పంచ్ ప్రియాంక నామానాయక్ తదితరులు పాల్గొన్నారు

# గణేశాన్న యువసేన ఆధ్వర్యంలో స్వచ్ఛందంగా శ్రమదానం




**శుభ తెలంగాణ :**మహబూబాద్ జిల్లా బయ్యారం:.. మండలంలోనీ కొత్తపేట గ్రామంలో గణేశాన్న యువసేన ఆధ్వర్యంలో శనివారం స్వచ్ఛ కొత్తపేట కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గణేష్ అన్న యువసేన సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొని గ్రామం మొత్తం పరిశుభ్రంగా ఉండాలని ప్లాస్టిక్ చెత్త చెదారం లేకుండా శుభ్రం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలోని ప్లాస్టిక్ నివారించాలని ఇంటి పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉంచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు మరియు వైస్ ఎంపీపీ తాత గణేష్, గ్రామ సర్పంచ్ ఇరుప మమత, వార్డు మెంబర్స్ ఉప సర్పంచ్ తాత సురేష్, గ్రామ కమిటీ అధ్యక్షుడు రావూరి శరత్, పుల్లూరు సుధాకర్ మరియు గ్రామపంచాయతీ పాలకవర్గం గ్రామ బూత్ కమిటీ అధ్యక్షుడు దాసరి రాము బి ఆర్ఎస్ పార్టీ ముఖ్య శ్రేణులు గ్రామపంచాయతీ సిబ్బంది పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఘనంగా టీడీపీ జ్ఞానేశ్వర్ జన్మదిన వేడుకలు

**శుభ తెలంగాణ :**చింతపల్లి మండలంలోని మాల్ పట్టణ కేంద్రంలో తెలంగాణ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ జన్మదిన వేడుకలు మండల వ్యాప్తంగా టిడిపి శ్రేణులు ఘనంగా జన్మదిన వేడుకలు చేశారు మాల్ పట్టణ కేంద్రంలో సాగర్ హైవే పై కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు యాచారం రవీందర్ గౌడ్, జిల్లా సీనియర్ నాయకులు వుప్పల రమేష్, గోడుకొండ్ల గ్రామ శాఖ అధ్యక్షులు రెడ్డగోని పెద్దయ్య, దోటి సంతోష్, వర్కాల యాదగిరి,టిడిపి కార్యకర్తలు నాయకులు తదితరులు



పాల్గొన్నారు

## చింతపల్లి మండల సర్వ సభ్య సమావేశం




**శుభ తెలంగాణ :**చింతపల్లి మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో మండల సర్వ సభ సమావేశన్ని శనివారం ఎంపీపీ కొండూరి భవాని పవన్ కుమార్ అధ్యక్షతన ఎంపీడీవో రాజు ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ సమావేశంలో అన్ని శాఖల వారు ఈ సమావేశంలో గత మూడు నెలల కాలంలో చేపట్టిన అభివృద్ధి పనుల గురించి నివేదికలను చదివి వినిపించారు ఎంపిటిసిలు సర్పంచ్ లు ఎంపీడీవో తహశీల్దార్ అధికారులు

# ఏజెన్సీ విప్లవోద్యమంలో చేపూరి రంగన్న కృషి మరువలేనిది-గౌని ఐలయ్య



**శుభ తెలంగాణ :** మహబూబాబాద్ జిల్లా బయ్యారం:..గోదావరి ప్రతిఘటన పోరాటంలో భాగంగా బయ్యారం ఏజెన్సీలో ఆదివాసి పీడిత వర్గాల కోసం ఐదు దశాబ్దాల పాటు చేపూరి రంగన్న ఎనలేని కృషి చేశాడని సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య అన్నారు. రంగన్న రెండవ వర్ధంతి సందర్భంగా బయ్యారం న్యూడెమోక్రసీ కార్యాలయంలో పార్టీ శ్రేణులతో కలిసి రంగన్న సంస్మరణ సభ నిర్వహించారు. రంగన్న చిత్రపటానికి పూలు వేసి ఘనంగా నివాళులర్పించిన అనంతరం ఆయన ప్రసంగిస్తూ ఏజెన్సీలోని ఆదివాసి, గిరిజన, పీడిత తాడిత ప్రజల కోసం సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ విశేష కృషి చేసిందని, బయ్యారం మండల ఏజెన్సీలో ఆదివాసీలు,గిరిజనులు భూములు సాధించడానికి తునికాకు రేట్లు, వ్యవసాయ కూలీ రేట్ల పెంపుదల కోసం పార్టీ నాయకత్వంలో రంగన్న ముందుండి పోరాడాడని ఆయన అన్నారు. పార్టీ పోరాట ఫలితంగానే ఈనాడు ఆదివాసి, గిరిజనుల జీవితాల్లో మార్పు వచ్చిందని ఆయన అన్నారు.గోదావరి లోయ ప్రతిఘటనా పోరాటం ఆదివాసీలకు ఆత్మగౌరవ చైతన్యాన్ని అందించిందని, విప్లవోద్యమంలో రంగన్న లాంటి వారు అనేకమంది పీడిత ప్రజల కోసం జీవితాంతం కృషి చేసి అసువులు బాశారని, వారి ఆశయాల సాధన కోసం పోరాడాలని ఆయన పార్టీ శ్రేణులకు, ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కొదుమూరి వీరభద్రం, కూనూరి యుగంధర్, ఊకె శేషు,ఏనుగుల మురళి, జెర్రిపోతుల బుచ్చయ్య ,మునీందర్, మహేష్ తదితరులు పాల్గొన్నారు..

## కాంగ్రెస్ పార్టీ నిరుపేదల పార్టీ



**శుభ తెలంగాణ :**పుల్కల్ మండల పరిధిలోని గొంగులూర్ తండా గ్రామంలో మాజీ డిప్యూటీ సీఎం కుమార్తె త్రిష దామోదర్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. గ్రామస్తుల సమస్యలు తెలుసుకుంటూ వచ్చే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో ప్రతి ఒక్కరి సమస్యలు తీరుతాయని కాంగ్రెస్ పార్టీ నిరుపేదల పార్టీ అని ఆమె తెలిపారు.వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలిస్తే వంట గ్యాస్ 500 రూపాయలకు మహిళలకు బస్సు ప్రయాణం ఉచితం రైతులకు ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ ఇలా నిరుపేదలకు సంబంధించిన పథకాలు ప్రవేశపెడతామని కాబట్టి వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపియమని ఆమె గ్రామ ప్రజలను కోరారు.అందోల్ నియోజకవర్గంను అభివృద్ధి పథంలో నడిపించింది కేవలం దామోదర్ రాజనర్సింహ గారే నని ప్రస్తుత బీఆర్ఎస్ ప్రభుత్వంలో డబుల్ బెడ్రూంలు లేవని రోడ్లు లేవని ప్రభుత్వ స్కూల్లో పరిస్థితి బాగాలేదని గ్రామాలలో చాలా సమస్యలు ఉన్నాయని ఆమె తీవ్రంగా మండిపడ్డారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు దుర్గారెడ్డి సీనియర్ కాంగ్రెస్ నాయకులు లక్ష్మారెడ్డి రామకృష్ణారెడ్డి పడమటి యాదగిరి యువజన నాయకులు శ్రీకాంత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## టీ.ఏ.జే.ఎఫ్ రాష్ట్ర ప్రచార కమిటీ చైర్మన్ షేక్ మహబూబా కు సన్మాన కార్యక్రమం

టి ఎ జె ఎఫ్ పటాన్చెరు యూనియన్ సభ్యులు



**శుభ తెలంగాణ :**సంగారెడ్డి జిల్లా పటాన్ చేరు మండల పరిధిలోని ఇస్నాపూర్ గ్రామంలో టి,ఏ,జే,ఎఫ్ రాష్ట్ర ప్రచార కమిటి ఛైర్మన్ గా నూతనంగా బద్యాతలు తీసుకున్న షేక్ మహబూబ్ కి టి,ఏ,జే,ఎఫ్ సభ్యుల ఆధ్వర్యంలో శాలువా తో సన్మానించారు. ఈ క్రార్యక్రమంలో టి,ఏ,జే,ఎఫ్ అధ్యక్షులు సంగారెడ్డి జిల్లా టౌన్ ప్రెసిడెంట్ ఎండి జాకీర్, పటాన్చెరు వైస్ ప్రెసిడెంట్ హరీష్ రెడ్డి, జనరల్ సెక్రెటరీ శ్రీకాంత్, అనిల్, సత్యనారాయణ, స్వామి, శ్రీకాంత్, మహేష్ యాదవ్, నవీన్ రెడ్డి నరసింహ చారి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవ వేడుకలు

**శుభ తెలంగాణ :**ప్రపంచ ఫొటోగ్రాఫీ దినోత్సవం సందర్భంగా స్థానిక నారాయణ గిరి పైన కేమోరా సృష్టికర్త థగురె చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించినట్లు రంపచోడవరం ప్రొఫెషనల్ ఫొటోగ్రాఫర్స్ యూనిట్ సభ్యులు తెలిపారు. అనంతరం సీనియర్ ఫొటోగ్రాఫర్ సూర్య స్టూడియో అధినేత శ్రీనివాస్, భాను స్టూడియో అధినేత మురళీ నీ సత్కరించారు.ఈ కార్యక్రమం లో రంపచోడవరం లో పలు స్టూడియో అధినేతలు, అవుట్ షాట్ ఫోటో గ్రాఫర్ లు పాల్గొన్నారు.

# గతంలో ఇంటి స్థలాలు పొందిన జర్నలిస్టులే మరోసారి డబుల్ బెడ్రూంల కోసం ప్రయత్నాలు..

- నిరుపయోగంగా ఉన్న జర్నలిస్టుల ఇండ్లు..!
- పశువుల కొట్టాలకు మరియు అసాంఘిక కార్యక్రమాలకు అడ్డగా మారిన ప్రభుత్వం ఇచ్చిన జర్నలిస్టుల గృహాలు..



**మహబూబాబాద్ జిల్లా శుభ తెలంగాణ :** మహబూబాబాద్ జిల్లా తొర్రూర్ డివిజన్ కేంద్రంలోని స్థానిక ఆర్డిఓ కార్యాలయం పక్కన తొర్రూరు పట్టణ మరియు మండల ప్రాంతాలలో జర్నలిస్టులుగా పని చేస్తున్న జర్నలిస్టులకు గతంలో కాంగ్రెస్ పార్టీ హయాంలో ఇళ్ల స్థలాలు జర్నలిస్టులకు ఇవ్వడం జరిగింది. తదనంతరం అట్టి ఇళ్ల స్థలాలకు ఇందిరమ్మ ఇండ్ల స్కీంలో ఇల్లు నిర్మించుకోవడానికి ప్రభుత్వం ఇచ్చిన ఇంటి స్థలంలో లబ్ధి పొంది ఇల్లులు నిర్మించుకొని వాటిని వృధాగా వదిలి వేయడం జరిగింది. ఆ ఇండ్లు ఆసాంఘిక కార్యక్రమాలకు అడ్డగా మారాయని అదేవిధంగా కంప ఇతరత్రా వ్యర్థ పదార్థాలతో ఇండ్లు అసౌకర్యాలకు నిలయంగా ఉన్నాయని ఇంద్రమ్మ స్కీంలో ప్రభుత్వము నుండి ఆర్థిక సహాయాన్ని పొంది నిర్మాణాన్ని చేపట్టి ఆఇండ్లలో నివాసం ఉండకపోవడంతో ప్రభుత్వ సొమ్ము దుర్వినియోగం అయిందని పలువురు ప్రజలు చర్చించుకుంటున్నారు. అదేవిధంగా కాంగ్రెస్ హయాంలో ఇంటి స్థలాలు పొందిన జర్నలిస్టులు ఈ ప్రభుత్వ హయాంలో జర్నలిస్టులకు ఇస్తున్న ఇంటి స్థలాలు లేదా డబుల్ బెడ్ రూమ్ లలో లబ్ధి పొందిన జర్నలిస్టులే మళ్లీ ముందు వరసలో ఉంటూ మరోసారి డబుల్ బెడ్ రూమ్ లు లేదా ఇంటి స్థలాల లబ్ధి పొందుతున్నారు. కావున సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి గతంలో ఇంటి స్థలాలు పొంది ఇండ్లు నిర్మించుకున్న జర్నలిస్టులను గుర్తించి లబ్ధి జాబితా నుండి వారి పేర్లను తొలగించి లబ్ధి పొందని నిరుపేద వర్కింగ్ జర్నలిస్టులను గుర్తించి ఇంటి స్థలం లేదా డబుల్ బెడ్ రూమ్ మంజూరు చేయాలని అంటున్నారు.జర్నలిస్టులకు ప్రభుత్వం ఇచ్చిన ఇంటి స్థలాలలో ఇండ్లు నిర్మించుకొని నిరుపయోగంగా ఉన్న ఇండ్లను ఇండ్లు లేని నిరుపేదలకు లేదా నిజమైన నిరుపేద వర్కింగ్ జర్నలిస్టులకు ఆ ఇండ్లను మంజూరు చేయాలని పలువురు కాలనీవాసులు అంటున్నారు...

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



**వలిగొండ ఆగస్టు 19 శుభ తెలంగాణ :**జైనపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్త మోరిగాడి కుమార్ గౌడ్ తల్లి మోరిగాడి ఎల్లమ్మ మరణించినందున కాంగ్రెస్ పార్టీ భువనగిరి నియోజకవర్గ ఇంచార్జ్ పంజాల రామాంజనేయులు గౌడ్ 10000 ఆర్థిక సహాయం వారి కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది. జైనపల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు దూడలమధు గౌడ్ ఆధ్వర్యంలో వారి కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మొరిగాడి బాల్ నరసింహ గౌడ్, తంతలపల్లి బాలరాజు గౌడ్ అరుముల రాజు ముదిరాజ్ తంతరపల్లి బాలకృష్ణ గౌడ్ తంతారపల్లి జైందర్ గౌడ్, మోరిగాడి గణేష్ తదితరులు పాల్గొన్నారు

## గిరిజన మహిళను చిత్రహింసలు పెట్టిన వారిని తక్షణమే సస్పెండ్ చేసి జైలుకు పంపించాలి

- దాడి చేసిన పోలీసుల పై అట్రాసిటీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేసిన లంబాడి హక్కుల పోరాట సమితి మండల అధ్యక్షుడు పానుగోత్ బాలాజీ నాయక్



**శుభ తెలంగాణ** :గిరిజన మహిళను చిత్రహింసలు పెట్టిన వారిని తక్షణమే సస్పెండ్ చేసి జైలుకు పంపించాలని లంబాడి హక్కుల పోరాట సమితి పెద్దవంగర మండల అధ్యక్షులు పానుగోత్ బాలాజీ నాయక్ ఓ ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ తెలంగాణ ప్రభుత్వంలో రక్షణ కల్పించాల్సిన పోలీసు అధికారులే, స్వాతంత్ర్య దినోత్సవం నాడు ఒక మహిళపై థర్డ్ డిగ్రీ ఉపయోగించి చిత్రహింసలు పెట్టడం హేయమైన చర్య అని, వారిని తక్షణమే సస్పెండ్ చేసి జైలు పంపించి ఆమెకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఆమె కుటుంబానికి 25 లక్షల ఎక్స్ గ్రేషియాతోపాటు, డబుల్ బెడ్ రూమ్,ఆమె పిల్లల చదువును ప్రభుత్వం భరించాలని కోరారు.

## మహబూబాబాద్ జిల్లా స్థానిక ఎమ్మార్వో ఆఫీస్ ముందు 2%nd ANM లా నిర్వాధికా సమ్మె

- సెకండ్ %ూచీవీ% లకు రెగ్యులర్ చేయక పోతే రానున్న రోజులలో మా ఓట్ల తో ప్రభుత్వాన్ని గద్దె దింపుతం



**శుభ తెలంగాణ :**మహబూబాబాద్ జిల్లా స్థానిక %వీ=ూ% ఆఫీస్ ఎదురుగా

సుమారుగా నాలుగు రోజుల నుండి నిరవాధిక సమ్మె చేస్తునే ఉన్నారు. వారి యొక్క ప్రధానమైన డిమాండ్ బే శరత్ గా వారిని రెగ్యులర్ చేయాలని వారి యొక్క ప్రధాన మైన డిమాండ్ తో నిరవధిక సమ్మె కొనసాగిస్తూనే ఉన్నారు. వారు సుమారుగా 16 సంవత్సరాల నుండి ఏన్ని ఇబ్బందు వచ్చిన వారు ఎంత దూరమైనా వెళ్లి ప్రజలకు వైద్య పరమైన సేవ చేస్తూనే ఉన్నారు. కరోనా టైం లాంటి పరిస్థితులు వచ్చిన గాని ప్రజలకు ఆరోగ్యపరమైన సలహా సూచనలు ఇస్తూనే చావు బతుకులలో కూడా మేము వైద్యం చేయడం జరుగుతుంది. అదేవిధంగా చాలా రికార్డులు రాస్తూ, ఆన్లైన్ కూడా చేస్తూ, ప్రభుత్వం ఏ పథకం అయితే ఆరోగ్యపరమైనవి ప్రకటిస్తారో వారు ప్రజల్లో వైద్యపరమైన పనిని ప్రజలలోకి ముందుకు తీసుకుపోతూ పనిచేస్తున్నాము. అని సెకండ్ %ూచీవీ% లు వారి యొక్క బాధను వ్యక్తపరచడం జరిగింది.

తక్షణమే కెసిఆర్ గారు హరీష్ రావు గారు సెకండ్ ఏ. ఎన్. ఎం లను రెగ్యులరైజ్ చేయకపోతే మాకు ఉన్న ఓటు బ్యాంకుతో తప్పకుండా రానున్న రోజులలో ప్రభుత్వాన్ని గద్దె దింపుతామని బే శరత్తుగా మా ప్రధానమైన డిమాండ్ మా ఉద్యోగాలు పర్మినెంట్ చేయాలని చెప్పి డిమాండ్ చేయడం జరిగింది...

# ఉమ్మడి గుంటూరు జిల్లాలో మైలురాయిగా యువగళం



**ఆత్మీయ వీడ్కోలు పలికిన మాజీమంత్రి ప్రత్తిపాటి**

**శుభ తెలంగాణ : పల్నాడు ఇంఛార్జ్ ఆగస్టు 20**:రాష్ట్రంలో ప్రజా సమస్యలు తెలుసుకుంటూ.. వాటి పరిష్కారానికి భరోసా ఇస్తూ.. తెదేపాను అధికారంలోకి తీసుకురావడమే లక్ష్యంగా తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర ఉమ్మడి గుంటూరు జిల్లాలో జన ప్రభంజనం సృష్టించిందని తెదేపా రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మాజీమంత్రి ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. పల్లె ప్రాంతాల్లోనూ ప్రజల నుంచి విశేష స్పందన లభించిందని ప్రత్తిపాటి అన్నారు.

యువగళం అనుకుంటే ప్రజాగళంగా మారి పల్నాడు, గుంటూరు జిల్లాల్లో పోటెత్తిందని పేర్కొన్నారు. 188వ రోజు ఉండవల్లిలోని విడిది కేంద్రం నుంచి ప్రారంభమైన యువగళం పాదయాత్రలో లోకేష్ తో కలిసి ప్రత్తిపాటి పాల్గొన్నారు. పాదయాత్ర 2,500 కిలోమీటర్ల మైలురాయిని పూర్తి చేసుకున్న సందర్భంగా లోకేష్ కు ప్రత్తిపాటి శుభాకాంక్షలు తెలిపారు. ఉమ్మడి గుంటూరు జిల్లాలో విజయవంతంగా పాదయాత్ర పూర్తి చేసుకుని సీతానగరం వద్ద ప్రకాశం బ్యారేజీ మీదుగా విజయవాడ నగరంలోకి ప్రవేశించిన లోకేష్ కి ఉమ్మడి జిల్లా నేతలతో కలిసి ప్రత్తిపాటి ఆత్మీయ వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా ప్రత్తిపాటి మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ ఉమ్మడి గుంటూరు జిల్లాలో లోకేష్ ఎక్కడికెళ్లినా అన్నివర్గాల వారు నీరాజనాలు పలికారని, రాబోయే ఎన్నికల్లో ఉమ్మడి గుంటూరు జిల్లాలో అన్ని స్థానాలు గెలుచుకోవడంతో పాటు భారీ మెజార్టీ వస్తుందనేందుకు యువగళం పాదయాత్రకు వచ్చిన అపూర్వ స్పందనే సూచకమన్నారు. పల్నాడులో లోకేష్ పాదయాత్ర చరిత్రలో ఒక మైలురాయిగా నిలిచిపోతుందని వ్యాఖ్యానించారు. పాదయాత్ర ద్వారా ఉమ్మడి గుంటూరు జిల్లాకు అండగా ఉంటామన్న నమ్మకాన్ని యువనేత ప్రజల్లో కలిగించారన్నారు. చంద్రబాబు దార్శనికతకు దొరికిన పదునైన ఆయుధమే లోకేష్ అని ప్రత్తిపాటి అన్నారు. లోకేష్ తన పాదయాత్రలో ప్రజా సమస్యలపై సంపూర్ణ అవగాహన కల్పించుకుని అందుకు తగ్గట్టుగా పరిష్కార మార్గం ఎలా చూపాలో స్పష్టంగా చెబుతూ పరిపూర్ణ నాయకుడిగా ఎదిగారని ప్రత్తిపాటి పేర్కొన్నారు. జగన్ తన పాదయాత్రలో యువతకు మాయమాటలు చెప్పి, అధికారంలోకి వచ్చాక వారి భవిష్యత్తును అంధకారంలోకి నెట్టారన్నారు. లోకేష్ భవిష్యత్తు నాయకుడిగా, ప్రజా నాయకుడిగా ఎదుగుతున్నారని అన్నారు. పాదయాత్రలో పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేసిన తెదేపా నాయకులు, కార్యకర్తలు, మహిళలు, రైతులు, యువతకు ప్రత్తిపాటి కృతజ్ఞతలు తెలిపారు.

## ఘనంగా శతాదిక వృద్ధురాలు కొండే నాగమ్మ102 వ జన్మదిన వేడుకలు



**వలిగొండ ఆగస్టు 19 శుభ తెలంగాణ :** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం పరిధిలోనీ సుంకిశాల గ్రామంలో కొండే నాగమ్మ యొక్క 102 వ జన్మదిన కుమారులు కుమార్తెలు మనవరాళ్లు వేడుకలు నిర్వహించారు. కొడుకులు కొండే పుల్లయ్య కొండే కిష్టయ్య , కోడలు అండమ్మ ,పెద్ద కుమార్తె కీర్తిశేషులు దయ్యాల అంజమ్మ కుమారులు ,నలుగురు మనవరాళ్లు రాజమ్మ మంగమ్మ సరిత మాధవి. మనుమలు రమేష్ మహేష్, దెయ్యాల సత్యనారాయణ హైదరాబాదు వాస్తవ్యులు బంధుమిత్రులు కుటుంబ సభ్యులు అందరూ కలిసి కొండే నాగమ్మకు పూలమాలవేసి కేకు కట్ చేసి స్వీట్లు పండ్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించి 102 వ జన్మదిన వేడుకలు అంగరంగ వైభవంగా వేడుకలు జరుపుకున్నారు అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు . ఈ సందర్భంగా బంధుమిత్రులు మాట్లాడుతూ మా యొక్క బంధుత్వంలో 102 సంవత్సరాలు ఆరోగ్యంగా ఉన్న వారు కొండే నాగమ్మ మాత్రమే అని, మాకు చాలా సంతోషంగా ఉన్నదని అన్నారు.

## జ్ఞాపకాలకు మధురత ఫోటోగ్రఫీ వేడుకలు




**శుభ తెలంగాణ :**చింతపల్లి మండలంలోని మాల్ పట్టణ కేంద్రంలో 184వ ప్రపంచ ఫోటోగ్రఫీ గొప్పకళ వేడుకలు చింతపల్లి మండల ఫోటో వీడియో గ్రాఫర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎస్ఎస్ ఫంక్షన్ హాల్ మాల్ లో ఘనంగా నిర్వహించారు కార్యక్రమంలో భాగంగా మొదటగా ఫోటో కెమెరా సృష్టికర్త లూయిస్ డాగ్రే కు నివాళులర్పించారు అలాగే కీర్తిశేషులు సీనియర్ ఫోటోగ్రాఫర్ మాజీ అధ్యక్షులు బోడ ఆంజనేయులుకి నివాళులు అర్పించారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు నాదిరి గణేష్ ,ప్రధాన కార్యదర్శి మస్కు గిరి, కోశాధికారి జి శ్రీశైలం, ఉపాధ్యక్షులు నల్ల శంకర్, జిల్లా సహా కార్యదర్శి వెలుగు శ్రీనివాస్ ,జిల్లా కార్యదర్శి కందుల శ్రీరాములు ,మాజీ అధ్యక్షులు నర్సింగ్ కృష్ణ ,రాజేష్ సాగర్, మాజీ జిల్లా సహకార్యదర్శి లక్ష్మణ సాగర్ , మరియు చింతపల్లి మండల ఫోటో వీడియో గ్రాఫర్ లు అందరూ పాల్గొన్నారు

# దొంగ ఓట్లకు అడ్డా గా చిలకలూరిపేట


- 159 వ పోలింగ్ బూత్ అక్రమాలపై రాష్ట్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు
- మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు

**శుభ తెలంగాణ : (చిలకలూరిపేట )ఆగస్టు**

చిలకలూరిపేట పట్టణ పరిధిలోని స్థానిక 159 వ పోలింగ్ స్టేషన్ పరిధిలో అధికార పార్టీ నేతలు, స్థానిక %దీూా% సహకారంతో గత ఓటర్ జాబితాలో చేర్పించిన దొంగ ఓట్ల విషయంపై తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేయడం జరిగింది. గత సంవత్సరం ఓటర్ల జాబితా తయారీ సమయంలో పట్టణంలో మొత్తం 1000 లోపు నూతన ఓటర్ల నమోదు జరుగగా, కేవలం 159 వ పోలింగ్ స్టేషన్ పరిధిలో 133 ఓట్లు చేర్పించడం జరిగింది. స్థానిక %జూ% నేత,%దీూా% కుమ్మక్కై %ఎఎజూ% నేతల బంధువుల ఓట్లను వారి స్వంత డోర్ నెంబర్లలో నూతన ఓటర్లుగా నమోదు చేయించడం జరిగింది. వేలూరు, తిమ్మాపురం, నాదెండ్ల మరియు ఇతర గ్రామాలకు చెందిన వారిని పెద్ద ఎత్తున ఓటర్లుగా చేర్పించడం జరిగింది. ప్రస్తుతం జరుగుతున్న ఓటర్ వెరిఫికేషన్ లో సదరు ఓటర్లకు 159 వ పోలింగ్ స్టేషన్ పరిధికి ఏ మాత్రం సంబంధం లేదని పూర్తి ఆధారాలతో సమాచారం సేకరించడం జరిగింది. సదరు దొంగ ఓటర్లను వారి గ్రామాలకు వెళ్లి ఈ వారం రోజులలో తెలుగుదేశం పార్టీ నేతలు చిలకలూరిపేట పట్టణంలో మీకు ఓట్లు ఎలా వచ్చాయి అని సంప్రదించగా,మా బంధువులుగా ఉన్నటువంటి నెహ్రూ నగర్ కు చెందిన వైసీపీ నేతలు మా పాస్ పోర్ట్ ఫోటోలు,మా వివరాలు గత సంవత్సరం తీసుకువెళ్లారని,అంతవరకు మాత్రమే మాకు తెలుసని కొందరు తెలిపారు. మరికొందరు అక్కడ మాకు ఓట్లు వచ్చిన సంగతి తెలుసునని తెలిపారు.మొత్తం నూతనంగా చేర్పించిన 133 ఓట్లలో 91 ఓట్లు దొంగ ఓట్లుగా గుర్తించడం జరిగింది.మొత్తం 91 ఓట్లకు సంబంధించిన ఓటర్ గుర్తింపు కార్డులు స్థానిక వైసీపీ నేత వద్ద ఉంచుకోవడం చాలా దుర్మార్గం. ఇంత పెద్ద ఎత్తున జరిగిన ఈ దొంగ ఓట్ల నమోదులో స్థానిక బిఎల్ఓ ప్రధాన పాత్ర పోషించడం జరిగింది.స్థానిక నేత మరియు మంత్రి విడుదల రజిని మార్గదర్శకత్వంలో ఈ దొంగ ఓట్ల చేర్పుల ప్రక్రియను నియోజకవర్గంలో జరిపినట్లు రాష్ట్ర ఎన్నికల సంఘానికి శుక్రవారం ఫిర్యాదు పంపించడం జరిగిందని ప్రతిపాటి పుల్లారావు తెలిపారు .ఈ విధంగా దొంగ ఓట్లు నియోజకవర్గంలో మరి ఎన్ని చోట్ల చేర్చారు అనే విషయం ఎన్నికల సంఘం ప్రత్యేక దృష్టితో పరిశీలించాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ ను ఈ సందర్భంగా కోరినట్లు ప్రత్తిపాటి తెలియజేశారు.




## అగ్రికల్చర్ బీఎస్సీ విద్యార్థుల అనుభవ కార్యక్రమం




**మహబూబాబాద్ జిల్లా శుభ తెలంగాణ :**.మండల కేంద్రంలోని బయ్యారం గ్రామ పంచాయితి పరిదిలో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వ విద్యాలయ టీవియం వరంగల్ వ్యవసాయ కళాశాల బీస్సీ అగ్రికల్చర్ చివరి సంవత్సరం విద్యార్థినీలు శనివారం వ్యవసాయ అనుభవ కార్యక్రమంను రైతులతో కలిసి నిర్వహించారు . ఈసందర్భంగా గ్రామీణ బాగస్వామ్యం విశ్లేషణాత్మక తులనం సదస్సును నిర్వహించి వనరులు, వివిధ రకాల పంటలు , ప్రాధాన్యత , ర్యాంకింగ్ , వ్యవసాయ కాలచక్రం, టైమ్ లైను, చపాటి పటం గురించి రైతులకు మ్యాప్ ద్వారా వివరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కోటమ్మ, కెవికె సైంటిస్టు కిషోర్ , వ్యవసాయ శాఖ ఏఇఓ లు సురేష్, విద్యార్థినీలు అఖిల,అక్షర, అమీనా మహవీన్ , ద్రవని, హర్షిత , రైతులు బాస్కర్ రెడ్డి, ఇంద్రారెడ్డి, వీరన్న శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కుల వృత్తుల వారికి లక్ష రూపాయల చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే..



**శుభ తెలంగాణ :** కామారెడ్డి జిల్లా పిట్లం మండల కేంద్రంలోని కుల వృత్తుల వారికి తెలంగాణ ప్రభుత్వం సీఎం కేసీఆర్ అందిస్తున్నటువంటి వెనుకబడిన కులాల వారికి వారి అభివృద్ధి కోసం లక్ష రూపాయల చెక్కులు జుక్కల్ నియోజకవర్గం ఎమ్మెల్యే హనుమంత్ సిందే చేతుల మీదుగా జుక్కల్ నియోజకవర్గం లోని అన్ని మండలాల కు సంబంధించిన లబ్ధిదారుల వారికి కింద అందజేశారు. సందర్భంగా వారు మాట్లాడుతూ వెనుకబడిన కులవృత్తుల వారు ఆర్థికంగా వెనుకబడకుండా వారి జీవన ప్రమాణ స్థాయి రేటు పెంచడానికి ఆర్థికంగా ఎదగడానికి తనంతట తాను బతకాలని ఉద్దేశంతోనే ఈ యొక్క సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి నిరుపేదలకు ఆసరా నిలుస్తుందని ప్రజల మనిషి ప్రజల కష్టాలు చూసి న ఒక రైతు బిడ్డ అని వారు ఉన్నంతవరకు మనకి ఎటువంటి లోటు లేదు అని మళ్లీ ఆయన్ని సీఎంగా గెలిపించుకోవాలని మనకు అభివృద్ధి ఇంకా జరుగుతుందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో పిట్లం ఎంపిపి కవిత విజయ్ జెడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి పిట్లం గ్రామ సర్పంచ్ విజయ శ్రీనివాస్ రెడ్డి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ అన్నారం వెంకటరామిరెడ్డి మరియు రైతు సమన్వయ సమితి అధ్యక్షులు దేవేందర్ రెడ్డి చైర్మన్ ఏఎంసీ చైర్మన్ వాసవి సావిత్రి రమేష్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ లక్ష్మీబాయి బాబు సింగ్ టిఆర్ఎస్ నాయకులు నియోజకవర్గంలోని ఆరు మండలాల ఎంపీపీలో జడ్పిటిసిలు రైతు సమన్వయ సమితి అధ్యక్షులు మార్కెట్ కమిటీ చైర్మన్ లు సింగిల్ విండో చైర్మన్లు ఎంపిటిసిలు సర్పంచ్లు తదితరులు పాల్గొన్నారు.

## నిర్విరామంగా ప్రత్తిపాటి ఫౌండేషన్ 'అన్న క్యాంటీన్ల' సేవలు



**శుభ తెలంగాణ :(చిలకలూరిపేట) ఆగస్టు 20:**చిలకలూరిపేటలో ప్రత్తిపాటి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్ల సేవలు నిర్విరామంగా కొనసాగుతున్నాయి. స్థానిక గడియార స్తంభం సెంటర్, ఎన్ఆర్టీ సెంటర్ లో ఏర్పాటు చేసిన రెండు అన్న క్యాంటీన్ల ద్వారా నిత్యం పేదలకు, యాచకులకు, వలస కార్మికులకు నాణ్యమైన, రుచికరమైన భోజనాలు అందిస్తున్నారు. రెండు అన్న క్యాంటీన్లకు నిరుపేదల నుంచి విశేష స్పందన లభిస్తోంది. రెండు అన్న క్యాంటీన్ల ద్వారా 900 మందికి భోజన వసతి కల్పించారు. పేదల ఆకలి తీరుస్తోన్న ప్రత్తిపాటి ఫౌండేషన్ అన్న క్యాంటీన్లు... స్థానికుల మన్ననలు పొందుతున్నాయి. పేదోడికి పట్టెడన్నం పెడుతున్న మాజీమంత్రి ప్రత్తిపాటి పుల్లారావు సేవలను చిలకలూరిపేట పట్టణ ప్రజలు అభినందిస్తున్నారు. రెండు అన్న క్యాంటీన్ల వద్ద తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు స్వచ్ఛందంగా సేవలు అందిస్తున్నారు. శనివారం రెండు అన్న క్యాంటీన్ల వద్ద తెలుగుదేశం పార్టీ నాయకులు జవ్వాజి బుచ్చిబాబు, తిరుమలశెట్టి శ్రీనివాసరావు, అద్దంకి ఉదయ్ శంకర్ సింగ్, తదితరులు పాల్గొని స్వచ్ఛందంగా సహాయ సహకారాలు అందించారు.

## పేదింటి యువతి పెళ్ళి ఖర్చులకు ఆర్థిక సహాయం!



**శుభ తెలంగాణ : ఒంగోలు ప్రతినిధి ఆగస్టు 19:**ప్రపంచ మానవతా దినోత్సవం సందర్భంగా సూర్య శ్రీ దివ్యాంగుల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పామూరుకి చెందిన షేక్ హబీబా కుటుంబానికి వివాహ ఖర్చుల నిమిత్తం శనివారం సంఘం కార్యాలయంలో సూర్య శ్రీ ట్రస్ట్ చైర్ పర్సన్ షేక్ షాహనాజ్ ఒంగోలు నగర అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు మారెళ్ళ సుబ్బారావు ల ద్వారా 15 వేల రూపాయలు అందజేయడమైనది .
ముఖ్య అతిథిగా హాజరైన మారెళ్ళ సుబ్బారావు మాట్లాడుతూ..
తండ్రిని కోల్పోయి తల్లి మీద ఆధారపడిన ఈ యువతికి ప్రపంచ మానవత్వ దినోత్సవం రోజున ప్రవాస భారతీయుడు రఘురాం తాటిమల్ల గారి సహకారంతో ఆర్థిక సహాయం అందచేయడం ఎంతో ఆనందంగా ఉందన్నారు.
ఈ సందర్భంగా ట్రస్ట్ కార్యదర్శి షేక్ సర్దార్ భాషా మాట్లాడుతూ.. తమ సంస్థ ద్వారా ఇప్పటికే ఎంతో మందికి వైద్యం,విద్య, తలదాచుకొనేందుకు ఇంటిని నిర్మించి ఇవ్వటం జరిగిందన్నారు. ఎవరైనా అర్హులైన పేదవారు విద్య, వైద్యం, జీవనోపాధి కోసం తమ సెల్ నెం.9703466669 కి గానీ పాత ప్రజా రాజ్యం పార్టీ ఆఫీసు పక్కన గల తమ సూర్యశ్రీ దివ్యాంగుల చారిటబుల్ ట్రస్ట్ కార్యాలయం నందు కానీ తమను సంప్రదిస్తే చేతనైన ఆర్థిక సహాయం తాము అందిస్తామని తెలిపారు.

## ఉమ్మడి గుంటూరు జిల్లా కార్యదర్శి తోట రాజ రమేష్ ఆధ్వర్యంలో ఉచిత మెగా మెడికల్ క్యాంపు



**శుభ తెలంగాణ : పల్నాడు ఇంఛార్జ్ ఆగస్టు 20**:చిలకలూరిపేట మండలం, వేలూరు గ్రామంలో చిలకలూరిపేట జనసేన పార్టీ మరియు వేలూరు గ్రామ జనసేన పార్టీ నాయకుల ఆధ్వర్యంలో ఉచిత మెగా మెడికల్ క్యాంపు నిర్వహించడం జరిగింది. వేలూరు గ్రామ ప్రజలు సుమారు 350 మంది కి పైగా ఉచితంగా వైద్యులు పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జనసేన పార్టీ ఉమ్మడి గుంటూరు జిల్లా కార్యదర్శి తోటరాజ రమేష్ పాల్గొని వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా రాజా రమేష్ మాట్లాడుతూ పోరాటాల పురిటిగడ్డ వేలూరు గ్రామంలో జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహించటం గర్వంగా ఉందని అన్నారు. నియోజకవర్గం లోని అన్ని గ్రామాలలో చిలకలూరిపేట జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఉచిత మెడికల్ క్యాంపులు నిర్వహించడం జరుగుతుందని రాజా రమేష్ తెలిపారు. మండల అధ్యక్షులు పఠాన్ ఖాదర్ బాషా అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో జిల్లా సంయుక్త కార్యదర్శి షేక్ సుభాని, చిలకలూరిపేట నియోజకవర్గ నాయకులు షేక్ మునీర్ హసన్, సాంబ, స్టీల్అంజి, సివి రామన్, బ్రహ్మ స్వాములు, తోటకూర రమేష్, జానీ భాష, వెంకటస్వామి వేలూరు గ్రామ జనసేన పార్టీ నాయకులు బొంత పిలిపియ్య, చౌటుపల్లి ఆశీర్వాదం, చౌటుపల్లి చిన్న ఆశీర్వాదం, చౌటుపల్లి మరియదాసు, ఏలియా, అశోక్, బాజీ బాబు, బొంత నరేంద్ర, ఈపూరి బుజ్జి, దేగల అభి, మోజేషు, నరేంద్ర, నాగేంద్రబాబు, మస్తానయ్య, పుల్లయ్య, రత్తయ్య, ఈశ్వర్, ముని,రాజేష్, సురేష్, జకరయ్య, అశోక్, నాగరాజు, బుజ్జి.


# బిజెపితోనే తెలంగాణ సుస్థిర అభివృద్ధి సాధ్యం

- ముఖ్యఅతిథిగా రాష్ట్ర ఎస్సీ మోర్చా అధ్యక్షులు కొప్పు భాష
- దళిత బంధు బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకేనా మామూలు ప్రజలకు కాదా..
- డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, జగ్ జీవన్ రావుకి షాష్టాంగ నమస్కారం చేసి వినతి



**ఇబ్రహీంపట్నం, ఆగస్ట్ 19 శుభ తెలంగాణ :**భారతీయ జనతా పార్టీతోనే సుస్థిర అభివృద్ధి సాధ్యమని తెలంగాణ ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొప్పు బాషా అన్నారు.యాచారం మండలం లో బిజెపి అధ్యక్షులు తాండ్ర రవీందర్ ఆధ్వర్యంలో దళితబంధు, బీసీ బందు, గృహ లక్ష్మి పథకాలు రేషన్ కార్డ్స్, పింఛన్లు ధరణి పథకాలు అర్హులైన వారికి ఇవ్వాలని మహా ధర్నా కార్యక్రమం చేయడం జరిగింది ఇట్టి కార్యక్రమనికి ముఖ్య అతిథిగా ఎస్సి మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొప్పు బాష హాజరైనారు. మండలంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, జగ్ జీవన్ రావుకి షాష్టాంగ నమస్కారం చేసి వినతిపత్రం అందజేశారు.అంబేద్కర్ చౌరస్తా నుండి మండల కార్యాలయం వరకు భారీ ర్యాలీ తో వెళ్లి అధికారులకు వినతిపత్రం అందించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ..తెలంగాణ అభివృద్ధి చెందాలంటే వచ్చే ఎన్నికలలో బిజెపినే గెలిపించాలన్నారు.నిరుద్యోగులకు ఎన్నికల సమయంలో నిరుద్యోగ భృతి ఇస్తామని హామీ ఇచ్చి నిరుద్యోగులను ముఖ్యమంత్రి కేసీఆర్ మోసగించారన్నారు. నోటిఫికేషన్లు ఇవ్వకుండా నిరుద్యోగులను ఇబ్బందుల పాలు చేస్తున్నారని విమర్శించారు. స్వరాష్ట్రంలో ఎన్నో ఉద్యోగాలు వస్తాయని ఆశపడిన నిరుద్యోగులకు తెలంగాణ ప్రభుత్వం నట్టేట ముంచిందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం మేల్కొని నోటిఫికేషన్లు విడుదల చేసి నిరుద్యోగ భృతి కూడా చెల్లించాలని ఆయన అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరిస్తున్నామని తెలంగాణ రాష్ట్రంలో రైతు ఆత్మహత్యలు పెరిగాయని తెలంగాణ అభివృద్ధికి ప్రభుత్వం సహకరించడం లేదని విమర్శలు చేస్తూనే కేంద్ర పథకాల నిధులను సొంత పథకాలకు వాడుకుంటున్నారని తెలిపారు.ప్రభుత్వ ఆస్తులు అమ్మి బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు దళితబంధు, బీసీ బందు,గృహ లక్ష్మి పథకాలు ఇస్తున్నాడు. రాబోయే రోజుల్లో తెలంగాణలో బిజెపి అధికారంలోకి రావడం ఖాయమనిఅన్నారు.ఈ కార్యక్రమంలో నాగిని యాదయ్య,నారెడ్ల వెంకట్ రెడ్డి, గొల్ల పల్లి జంగయ్య గౌడ్, ముంత జంగయ్య, గోగికర్ రమేష్, గొల్ల పల్లి శ్రీధర్ గౌడ్,రాయకంటి విజయ్ కుమార్,పుప్పాల శాంతి కుమార్, పగడాల శ్రీశైలం, పల్లపు నరేష్,నక్క శ్రీనివాస్ యాదవ్, ఎలిమినేటి శ్రీనివాస్ రెడ్డి,మేకల బాల కృష్ణ రెడ్డి, సందీప్ రెడ్డి, ప్రవీణ్ రెడ్డి,విరబొమ్మల శ్రీనివాస్, దొంతగోని నరేందర్, మెహెందికర్ సురేష్,సంతోష్ గుప్త,నడుకుడి కృష్ణ, పత్తి రాజు, విష్ణు రెడ్డి, నాగని కుమార్, బైకని పాండు, హరి కృష్ణ, కుంటి రాజు యాదవ్,సాటు మల్లేష్,దయాకర్, సభవత్ గణేష్,నాగరాజు, శ్రీనాథ్ గుడాల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## సీతారామపురం కాలనీ వాసులకు సీసీ రోడ్ సదుపాయం కల్పిస్తాం: కార్పొరేటర్ కళ్లెం నవ జీవన్ రెడ్డి




**ఎల్బీనగర్, ఆగస్ట్ 19 శుభ తెలంగాణ :** హయత్ నగర్ డివిజన్ లోని సీతారామపురంలో శనివారం స్థానిక డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవ జీవన్ రెడ్డి అధికారులతో కలసి అభివృద్ధి పనుల నిమిత్తం కాలనీలో పర్యటించారు. ఈ సందర్బంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. వచ్చే వారం రోజులో కాలనీలో సీసీ రోడ్ల పనులు ప్రారంభమవుతాయన్నారు. అధికారులు కాలనీలో లెవెల్స్ పరిశీలించి రాబోయే కాలంలో కాలనీ వాసులకి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సిసి రోడ్ల నిర్మాణం చేపట్టాలని అధికారులకు వారు సూచించారు. ఈ కార్యక్రమంలో డిఇ దామోదర్ రావు, ఎఇ నరేంద్ర తేజ, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ మానవత దినోత్సవ సందర్భంగా వృద్ధాశ్రమానికి ఆర్థిక సాయం

**గిద్దలూరు ఆగస్ట్ 19 శుభ తెలంగాణ :**ప్రపంచ మానవత దినోత్సవ సందర్భంగా శనివారం యువ ప్రగతి పథం స్వచ్ఛంద సంస్థ వారు సొంత నిధులతో ప్రకాశం జిల్లా గిద్దలూరు మండలం సంజీవని అనాధాశ్రమం చైర్మన్ శ్రీనివాసులు కి ఒక నెల ఆర్థిక సాయం చేశారు.ఈ సంద్భంగా అధ్యక్షులు పగిడి వేణుగోపాల్ మాట్లాడుతూ అపదల్లో కష్టాల్లో ఉన్న నిరుపేదలను గుర్తించి తమకు తోచిన విధంగా చేయూత అందిస్తూ సమాజ సేవలో ముందుకు వెళ్ళటం నిజమైన ఆనందం సంతోషం కలుగిస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో సంజీవని అనాథ వృద్ధాశ్రమం చైర్మన్ శ్రీనివాసులు సభ్యులు రత్నం నాగరాజు శ్రీనివాసుల నాయబ్ ఖాజా సిద్దయ్య పాల్గొన్నారు.



## వధూవరులను ఆశీర్వదించిన జ్ఞానేశ్వర ఫౌండేషన్ చైర్మన్ షేక్ జాన్ సైదా




**శుభ తెలంగాణ :**చిలకలూరిపేట పట్టణం 35 వ వార్డుకు చెందిన దుర్గ ప్రసాద్ నాయక్ వివాహం స్థానిక బృందావన్ కళ్యాణ మండపం లో శుక్రవారం రాత్రి జరగగా వివాహానికి హాజరై వధూవరులను ఆశీర్వదించిన జ్ఞానేశ్వర ఫౌండేషన్ చైర్మన్ షేక్ జాన్ సైదా వీరితో పాటుగా ఈ కార్యక్రమంలో పోతవరం సర్పంచ్ షేక్ అబ్దుల్ భాష, పట్నం కరీముల్ల, మోజేశ్, కరీం, మస్తాన్, సుభాని తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధికి ఆకర్షితులయ్యే బిఆర్ఎస్ పార్టీలో చేరికలు



**ఇబ్రహీంపట్నం,ఆగస్టు 19 శుభ తెలంగాణ :**సీఎం కేసీఆర్ నాయకత్వంలోనే అభివృద్ధి సంక్షేమం సాధ్యమని కేసీఆర్ అద్భుతమైన పాలనలో అభివృద్ధి, సంక్షేమానికి ఆకర్షితులై పలువురు నాయకులు కార్యకర్తలు బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని ఎమ్మెల్యే కిషన్ రెడ్డి అన్నారు. ప్రభుత్వ, ఎమ్మెల్యే సహకారంతో యాచారం మండలంలోని కొత్తపల్లి గ్రామంలో జరుగుతున్న గ్రామాభివృద్ధికి ఆకర్షితులై శనివారం ఆ గ్రామ సర్పంచ్ ఎండి. హబీబుద్దిన్ ఆధ్వర్యంలో ప్రతిపక్షాలకు చెందిన దాదాపు 25 మంది యువకులు ఎమ్మెల్యే సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి ఎమ్మెల్యే గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రాష్ట్రాన్ని ప్రగతి పథంలోనూ అగ్రగామి లోను నిలిపిన దార్శానికుడు సీఎం కేసీఆర్ అని బిఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు అత్యంత జనాదరణ పొందుతున్నాయని ఈ క్రమంలో ప్రజలంతా బిఆర్ఎస్ పార్టీ వైపే ఉన్నారని అన్నారు. నియోజకవర్గంలో ప్రతి గ్రామానికి అభివృద్ధి ఫలాలు, ప్రతి ఇంటికి సంక్షేమ ఫలాలు అందుతున్నాయని అన్నారు. కార్యక్రమంలో మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కర్నాటి రమేష్ గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ తలారి మల్లేష్, ఎస్సీ విభాగం మండల అధ్యక్షులు మండలి గోపాల్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మంచినీళ్లు పైపులైను లీకు ను పరిశీలించిన మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని



**శుభ తెలంగాణ :**చిలకలూరిపేట పట్టణంలోని పండరీపురం బ్యాంక్ కాలనీ కృష్ణానగర్ ఒకటో లైన్ నందు మంచినీళ్లు పైపులైను లీకు ను పరిశీలించిన మున్సిపల్ చైర్మన్ షేక్.రఫాని, మున్సిపల్ డిఈ రమణ, 15 ఫైనాన్స్ కమిషనర్ నెంబర్ కోటానాయక్ పరిశీలించారు.

శుభ తెలంగాణ
TELTEL/2017/72695
ఉన్నది ఉన్నట్లుగా రాసే తెలుగు దినపత్రిక
ఆదివారం | మేడ్చల్
20 ఆగస్టు 2023
www.subhatelangana.in


# గోకుల్ ప్లాట్స్ లో దారుణం.

- భార్య కుటుంబం పై భర్త విష ప్రయోగం..
- ఒకరు మృతి, ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మరో ముగ్గురు..
- కేసు ను చేధించిన మియాపూర్ పోలీసులు..
- 6గురు అరెస్ట్.. పరారీలో ప్రధాన నిందితుడు..

**శుభ తెలంగాణ :**ఒకరు డాక్టర్ మరొకరు పార్మసిస్ట్ ఇద్దరికి పెళ్లి అయ్యింది విడిపోయారు. రెండో పెళ్లితో మళ్ళీ ఇద్దరు ఒక్కటయ్యారు. పెళ్లి అయినప్పటి నుంచి భర్త వేధింపులు. దీంతో మళ్లీ విడివిడిగా ఉంటున్నారు. దీంతో కక్ష్య కట్టి భార్య కుటుంబాన్ని మట్టు బెట్టేందుకు విష ప్రయోగం భర్త చేసిన ఈ ప్రయత్నంలో ఒకరు చనిపోగా, మరో ముగ్గురు జివచ్ఛవంలా కాళ్లు చచ్చు బడిపోయి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ సస్పెన్స్ థ్రిల్లర్ సినిమా ను తలపించే ఘటన మియాపూర్ పోలిస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకున్నది. ఈ ఘటన కు సంబదించిన వివరాలు సీ ఐ ప్రేమ్ కుమార్ వెల్లడించారు. ముప్పవరపు శిరీష , అజిత్ కుమార్ లు భార్య భర్తలు. వీరికి 23 జూన్ 2018 న ఆర్యసమాజ్‌లో పెద్దల సమక్షంలో వివాహం జరిగింది. శిరీష వృత్తి రీత్యా డాక్టర్, అజిత్ పార్మాశిస్ట్ కాగా వీరిద్దరికీ ఇది రెండో పెళ్లి. పెళ్లయ్యాక ఇద్దరూ గోకుల్ ప్లాట్‌లో ఉంటున్నారు, పెళ్లి అయిన కొన్ని రోజులకే అజిత్ శిరీష ను మానసికంగా వేధించడం మొదలుపెట్టాడు. ఈ క్రమంలో కొన్ని రోజులకు అతను యూకే వెళ్ళిపోయాడు. అనంతరం శిరీష కు మాయ మాటలు చెప్పి యుకె కి రప్పించాడు. యూ కే కి వెళ్లినా ఎక్కడా మళ్లీ వేధించడం ప్రారంభించాడు, దీంతో శిరీష్ యూ కే లో తన భర్తపై పోలీసులకు ఫిర్యాదు చేసి విడాకుల నోటీసులు పంపింది . అప్పటి నుండి వారు విడివిడిగా ఉంటున్నారు. దీంతో అజిత్ కక్ష్య పెంచుకున్నాడు. వారి కుటుంబాన్ని మట్టు బెట్టేందుకు చేయని ప్రయత్నం లేదు. ఏకంగా ఇంజక్షన్ తో శరీరంలో కి విష ప్రయోగం చేస్తే క్రమంగా కాళ్లు చేతులు చచ్చుబడి మరణిస్తారు. వృత్తిరీత్యా అజిత్ పార్మశిస్ట్ కావడంతో ఈ తెలివితేటలు ఉపయోగించాడు. ఈ ఆపరేషన్ చేసేందుకు యూ కే నుంచి మార్చిలో అజిత్ ఇక్కడకు వచ్చినట్లు సమాచారం. శిరీష సోదరుడు పూర్ణేందర్ వివాహం జూన్ 3 2023 న హైదరాబాద్‌లో జరిగింది. గోకుల్ ప్లాట్‌లోని వారి ఇంటికిరాగా పెళ్లి విందు ఆరగించిన వారందరూ విరేచనాలు, కడుపునొప్పితో బాధపడ్డారు. శిరీష తల్లి ఉమా మహేశ్వరి చేతులు కాళ్ళు పని చేయలేదు గ్లోబల్ అవేర్ హాస్పిటల్ ఎల్బీనగర్ లో చికిత్స పొందుతూ జూన్ 25 మరణించింది. తండ్రి హనుమంత రావు, మరదలు బాలాశశిరేఖ ఇతర బంధువులు వారందరూ విరేచనాలు, కడుపునొప్పి, వాంతులతో ఆసుపత్రిలో చేరి కొన్ని రోజుల చికిత్స తర్వాత వారందరూ నడవలేకపోగా చేతులు , కాళ్ళు పనిచేయడంలేదు. శిరీష ఆమె కుమార్తె లక్ష్మి క్రీతి ఇద్దరూ అదే విరేచనాలతో బాధపడుతుండడంతో కజిన్ సోదరి బాలా శశిరేఖ వద్దకు వెళ్లింది.గుంటూరు లోని ఆసుపత్రిలో చికిత్స పొందగా అక్కడి వైద్యుడు వేయూరి రామ లరకనాథ్ పరీక్షించి ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు ఆర్సెనిక్ పాయిజన్ ఇచ్చి ఉండవచ్చని సమాచారం ఇచ్చాడు. దీంతో కుటుంబ సభ్యులందరూ పరీక్షించుకోగా అందరి శరీరంలో ఆర్సెనిక్ అధికంగా ఉన్నట్లు తేలింది. గోకుల్ ప్లాట్‌ల వాచ్‌మెన్ కొడుకు రమేష్ బంధువు అయిన పూర్ణేందర్ పై శిరీష కు అనుమానం వచ్చి పోలిసులకు పిర్యాదు చేయగా బండారం బయట పడింది. దీంతో ఆపరేషన్ లో పాల్గొన్న స్నేహితులు వినోద్ , అశోక్ బత్తుల, భవాని శంకర్, బుసిరాజు గోపీనాథ్ సహాయంతో పూర్ణేందర్ ఆహారంలో ఆర్సెనిక్ విషాన్ని వంటల్లో వాడే ఉప్పు, మిర్చి లలో కలిపారు .ఇదే పాయిజన్ శిరీష తల్లి మరణానికి కారణమయినట్లు పోలీసులు భావిస్తున్నారు. తన తల్లి చావుకు కారణమైన భర్త ముప్పరపు అజిత్, వినోద్, భవానీ శంకర్, అశోక్, గోపీనాథ్, ముత్తవరపు పూర్ణేందర్, రమేష్‌లపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని కోరారు. మియాపూర్ పీఎస్‌లో వీడియో 927/2023 సెక్షన్ 302,307, 120(బీ) 498ఏ ఆర్/ దబ్ల్యు34 కేసు నమోదైంది.
నిందితులు 7 గురిని అరెస్టు చేసి జ్యుడీషియల్ రిమాండ్‌కు పంపారు. అజిత్ కుమార్ ప్రధాన నిందితుడు పరారీలో ఉన్నాడు.

# రిజిస్ట్రేషన్ లో భారీగా వసూలు.. అధికారుల సహకారం.?

- బ్యాంకు లోన్లలో ఆ అధికారి రూటే సపరేట్.?
- స్టాంపు వేస్తే సుమారు 200 నుంచి 500 వరకు డిమాండ్




**నర్సింహులపేట, శుభ తెలంగాణ :**అమాయకమైన రైతులు నుంచి డబ్బులు వసూలు చేస్తున్న సంఘటన మహబూబాబాద్ జిల్లా నర్సింహులపేట మండలం తాహసిల్దార్ కార్యాలయంలో ఆలస్యం వెలుగులోకి వచ్చింది. వివిధ గ్రామాలకు చెందిన రైతులు తెలిపిన వివరాల ప్రకారం.. ఓ గ్రామానికి చెందిన ఓ మీడియేటర్ ఆధ్వర్యంలో రిజిస్ట్రేషన్ లో భారీగా వసూళ్లకు పాల్పడుతున్నట్లు రైతులు ఆరోపిస్తున్నారు. మరియు బ్యాంకు లోనుకు సంబంధించి మధ్యలో ఓ అధికారి సహకారంతో, మరో అధికారి, అటెండర్ ఇష్ట రీతిగా వసూళ్లకు పాల్పడుతున్నట్లు సమాచారం. మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన రైతులు, బ్యాంకు లోన్ కు అధికారుల సంతకంతో బ్యాంకు సమర్పించాల్సి ఉంటుంది. దీనిని ఆసరాగా చేసుకుని ఓ అధికారి, మరో పెద్ద అధికారికి భారీగా ముడుపులు ముడుతున్నట్లు సమాచారం. కార్యాలయంలో విధులు నిర్వర్తిస్తున్నా ఓ అటెండర్, మరో ఆపరేటర్ రిజిస్ట్రేషన్ లో భారీగా వసూలు చేస్తున్నట్లు పలువురు రైతులు బహిరంగంగా ఆరోపిస్తున్నారు. స్టాంపు వేస్తే సుమారు 200 నుంచి 500 వరకు డిమాండ్ చేసి వసూలు చేస్తున్నట్లు పలువురు రైతులు ఆరోపిస్తున్నారు. అధికారులపై వెంటనే ఉన్నతాధికారుల విచారణ చేసి చర్యలు తీసుకోవాల్సిందిగా పలు గ్రామాల రైతులు కోరుతున్నారు.

# డ్రైనేజీ పనులను పరిశీలించిన మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని



**శుభ తెలంగాణ :పల్నాడు ఇంఛార్జ్ ఆగస్టు 20 :**చిలకలూరిపేట పట్టణంలోని చౌదరి గెస్ట్ హౌస్, పాత మార్కెట్ యార్డ్ ఎదురుగా ఉన్నటువంటి మెయిన్ డ్రైనేజీ లోని శిల్ట్ పనులను పరిశీలించిన మున్సిపల్ చైర్మన్ షేక్.రఫాని మున్సిపల్ వైస్ చైర్మన్ లు వలేటి వెంకటేశ్వర్లు, కొలిశెట్టి శ్రీనివాసరావు,15 ఫైనాన్స్ కమిషనర్ నెంబర్ కోటనాయక్ 32 వార్డు కౌన్సిలర్ బిట్రా రాజేంద్ర 17వ వార్డు ఇన్చార్జి భరత్ పరిశీలించారు.

# బాధిత కుటుంబాలకు ప్రభుత్వం ఐదెకరాల ప్రభుత్వ భూమితో పాటు పది లక్షలు నష్టపరిహారం చెల్లించాలి....



- ఆమ్ ఆద్మీ కన్వీనర్, సుదర్శన్ మరియు పీపుల్ యాక్షన్ ఫోరం సభ్యులు విజయ్ కుమార్ డిమాండ్...
- ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ ప్రకాష్ డిమాండ్....
- దళితులు చనిపోతే స్థానిక.. రాజకీయ నాయకులకు పట్టదా......?
- వారి ఓట్లు అయితే కావాలి వారి చావులు అవసరం లేదా...

**శుభ తెలంగాణ : ప్రకాశం జిల్లా ప్రతినిధి ఆగస్ట్19:**మార్కాపురం నియోజకవర్గంలోని తర్లుపాడు మండలం కలుజులపాడు వద్ద రాత్రి 12 గంటల సమయంలో లారీ ఢీకొని ముగ్గురు దళిత యువకులు చనిపోతే ఇప్పటివరకు దళితుల వైపు స్థానిక రాజకీయ నాయకులు రాకపోవడంతో దళిత సంఘాలు, దళిత ప్రజలు, తీవ్రంగా ఆవేదం వ్యక్త పరుస్తున్నారు... గద్దె ఎక్కటానికి దళితుల ఓట్లు అయితే కావాలి,కానీ దళితులు చనిపోతే దళితుల చావులు కూడా వారికి పట్టావా అని అన్నారు.. ఇప్పటికైనా ప్రభుత్వం కలుగు చేసుకొని బాధిత కుటుంబాలకు ఒక్కొక్కరికి ఐదు ఎకరాల భూమితో పాటు,25 లక్షలు నష్టపరిహారం ప్రకటించి బాధితులకు న్యాయం చేయాలని ఈ సందర్భంగా జాతీయ నాయకులు కృష్ణ మాదిగ,ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ ప్రకాష్,ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా కన్వీనర్ వేషపోగు సుదర్శన్ రావు,పీపుల్స్ యాక్షన్ ఫోరం సభ్యులు విజయ్, ఎమ్మార్పీఎస్ నాయకులు భూదాల సురేష్, దళిత సంఘాల నాయకులు పేతురు, మరియు దళిత సంఘాల నాయకులు.. ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు. ఈ సందర్భంగా ఉదయం నుంచి పూర్తిగా రాకపోకలు స్తంభించాయి. ఇప్పటికైనా దానిక ఎమ్మెల్యే వచ్చి స్పష్టమైన హామీ ప్రభుత్వం తరఫున న్యాయం చేయాలని బాధిత కుటుంబాలతో పాటు, దళితులు పెద్ద సంఖ్యలో కోరుతున్నారు.

# ప్రజాస్వామ్య పరిరక్షణకు ప్రతి ఒక్కరు సహకరించాలి.

**తొర్రూరు డిఎస్పి వెంకటేశ్వర బాబు.**

**డీఎస్పీ వెంకటేశ్వర బాబు ను మర్యాదపూర్వకంగా కలిసిన వర్కింగ్ జర్నలిస్టులు.**



**శుభ తెలంగాణ :**ప్రజాస్వామ్య పరిరక్షణకు ప్రతి ఒక్కరు సహకరించాలని తొర్రూరు డిఎస్పి వెంకటేశ్వర బాబు అన్నారు. శనివారం తొర్రూరు వర్కింగ్ జర్నలిస్టులు ఇటీవల నూతనంగా డీఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన వెంకటేశ్వర బాబు ను మర్యాదపూర్వకంగా కలిసి పండ్ల మొక్కను బహుకరించారు. ఈ సందర్భంగా డిఎస్పి మాట్లాడుతూ ప్రజా ప్రతినిధులు నాయకులు అధికారులు ప్రజల సహకారంతోనే ప్రజాస్వామ్య పరిరక్షణ సాధ్యపడుతుందని ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. కలం కార్మికులు కూడా ఎవరో చెప్పగానే ఆవేశానికి పోయి కథనాలు రాయకుండా ప్రత్యేకంగా విశ్లేషణ చేసి రాయాలని జర్నలిస్టులకు సూచించారు. సమస్యలను పరిష్కరించే విధంగా ప్రభుత్వం అధికారుల దృష్టికి తీసుకు వెళ్లే విధంగా వాస్తవాలను రాసి ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని తెలిపారు. మర్యాదపూర్వకంగా కలిసిన వర్కింగ్ జర్నలిస్టులు కొమ్మనబోయిన యాకయ్య, చేను రామకృష్ణ, వేర్పుల మహేష్,దుర్సోజు వీరాంజనేయులు, రెడ్డబోయిన దిలీప్, బూరుగు శ్రీకాంత్, మధు, బీ. మురళి, పున్న%శీ% సారయ్య, వి. మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యలో రాణించేందుకు తల్లిదండ్రుల పాత్ర కీలకం



కస్తూర్బా పాఠశాల ప్రత్యేక అధికారి బి. శైలజ

**శుభ తెలంగాణ :**పిల్లలు ఉన్నత స్థాయి చదువుల్లో రాణించాలంటే తల్లిదండ్రుల పాత్ర చాలా ముఖ్యమని, విద్యపట్ల వారుకూడా ప్రత్యేక శ్రద్ధ చూపాలని కస్తూర్బా పాఠశాల ప్రత్యేక అధికారి బి. శైలజ కోరారు. శనివారం డివిజన్ కేంద్రంలోని కస్తూర్బా పాఠశాలలో పేరెంట్స్ కమిటీ సమావేశం నిర్వహించారు.
ఎస్ఎంసి చైర్మన్ రాములు అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో శైలజ మాట్లాడారు.
ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ....
పాఠశాలల్లో ఉపాధ్యాయుల విద్యా బోధన, పిల్లల విద్యా వికాసం వంటి విషయాలు తెలుసుకోవాలంటే ప్రతీ తల్లిదండ్రులు పాఠశాలలో నిర్వహించే పేరెంట్స్ కమిటీ సమావేశాలకు తప్పనిసరి హాజరుకావాల్సి ఉంటుందని అన్నారు. పిల్లలు ఎలా చదువుతు న్నారు, వారికి ఎలాంటి సమస్యలు ఉన్నాయనే విషయాలను తల్లిదండ్రులు తెలుసుకోవాలంటే పేరెంట్స్ కమిటీ సమావేశాలకు వస్తే పిల్లల సామర్థ్యం తెలుస్తుందని వివరించారు. గురువులతో పాటు తల్లిదండ్రులు శ్రద్ధ వహిస్తే విద్యార్థులు విద్యలో రాణిస్తారని పేర్కొన్నారు.ఈ సమావేశంలో ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# తొర్రూర్ మండల ఫోటో & వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్

**తొర్రూరు మండల అధ్యక్షులు మెరుగు కరుణాకర్ ఆధ్వర్యంలో**

**184 వ ప్రపంచ ఫోటోగ్రాఫర్స్ డే వేడుకలు ఉదయం 10 గంటలకు స్థానిక విశ్రాంతి భవనంలో ఘనంగా జరిగాయి**

**శుభ తెలంగాణ :**ఫోటోగ్రఫీ చిత్ర పితామహుడు లూయిస్-మండె- డాగురె గారి చిత్రపటానికి వారు పూలమాలవేసి జెండా ఆవిష్కరించడం జరిగింది
ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఫోటోగ్రఫీ సృష్టికర్త లూయిస్- మండె- డాగురె అని చరిత్ర మొదలు నేటి వరకూ ప్రపంచంలో జరిగే ప్రతీ సంఘటన ఫోటోగ్రాఫర్ చేతి నైపుణ్యం వల్లే నేడు చరిత్ర రూపంలో సజీవ సాక్ష్యంగా కన్పిస్తున్నాయని తెలిపారు.
ఒక ఛాయాచిత్రం వందల పదాలకు సమానమని, అపురూపమైన దృశ్యానికి నిదర్శనం ఛాయాచిత్రమని పేర్కొన్నారు. మధురమైన జ్ఞాపకాలను గుర్తు చేసేది ఒక్క ఫోటో మాత్రమేనని, ఫోటోలు తీయడం అద్భుత కళ అని అన్నారు. సమాజ అభివృద్ధిలో ఫోటోగ్రాఫర్ల పాత్ర కీలకమని కొనియాడారు. ప్రతి సన్నివేశాన్ని గుర్తుండిపోయేలా ఫోటో గ్రాఫర్లు తీసిన ఫోటోలు భావితరాలకు మధురమైన స్మృతులుగా మిగిలిపోతున్నాయన్నారు. మనం ఏ కార్యక్రమం చేపట్టిన ఫోటోగ్రాఫర్ ఉండడం ఎంతో ముఖ్యంగా మారిపోయిందన్నారు. ఫోటోగ్రాఫర్ వృత్తి అనేది ఒక గొప్ప కళ అని కొనియాడారు.




# అర్హులందరికీ గృహలక్ష్మి పథకాన్ని వర్తింపజేయాలి.

- గృహలక్ష్మి పథకం కింద అందజేసే మూడు లక్షల లు ఐదు లక్షల రూపాయలకు పెంచాలి.
- సీపీఎం మండల కార్యదర్శి ఎండీ యాకూబ్.



**శుభ తెలంగాణ :**అనేక పోరాటాల ఫలితంగా రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సంవత్సరంలో ఇంటి స్థలం ఉండి ఇల్లు కట్టుకోలేయడానికి సోమత లేని నిరుపేదలకు ఇంటి నిర్మాణం కొరకు గృహ లక్ష్మీ పథకాన్ని ప్రవేశ పెట్టారని ఈ పథకం కోసం ఇల్లు లేని అనేకమంది నిరుపేదలు అనేక ఆశలతో ఎదురు చూసి అతి తక్కువ సమయం ఇచ్చిన వయ ప్రయాసాల కోర్చి వేలాదిమంది పేదలు అప్లై చేసుకున్నారని అప్లై చేసుకున్న ప్రతి వారికి అర్హులందరికీ గృహలక్ష్మి కింద ఇల్లు మంజూరు చేసి మూడు లక్షల రూపాయలు గా కేటాయించిన దానిని ఐదు లక్షల రూపాయలకు పెంచాలని సిపిఎం తొర్రూరు మండల కార్యదర్శి ఎండి యాకూబ్ డిమాండ్ చేశారు. శనివారం స్థానిక డివిజన్ కేంద్రంలోని ప్రజా సంఘాల కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పథకాన్ని కప్పిపుచడం కోసం కొత్తగా గృహలక్ష్మి పథకాన్ని తీసుకొచ్చారని ఇది కూడా అసలైన నిరుపేద లబ్ధిదారులను విస్మరించి అనర్హులైన వారికే పెద్ద పీట వేయడం కోసమే ఈ పథకాన్ని తీసుకొచ్చారని విమర్శించారు. గృహలక్ష్మి పథకం కేవలం మూడు రోజులే దరఖాస్తు చేసుకోవడం కోసం సమయాన్ని కేటాయించడంతో నిజమైన లబ్ధిదారులకు తెలియక దరఖాస్తు చేసుకొని వారు చాలామంది ఉన్నారని అన్నారు. వైన్ షాపుల టెండర్ల కోసం 15 రోజులు గడువు ఇచ్చిన ప్రభుత్వం నిరుపేదల సొద్దింటి కల కోసం గృహలక్ష్మి పథకం అని సంకలేగరేసుకుంటున్న రాష్ట్ర ప్రభుత్వం కేవలం మూడు రోజులే దరఖాస్తు గడువు ఇవ్వటం ఏమిటని ఎద్దేవా చేశారు. అయిన వందలాదిబంది నిరుపేదలు అప్లై చేసుకున్నారని మాకు అద్భుతాయో లేదో అని భయాందోళనలో నిరుపేదలు కొట్టుమిట్టాడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అధికార పార్టీ స్థానిక ప్రజాప్రతినిధులకే అప్పజెప్పడడం కారణంగా అర్హులకు కాకుండా అనర్హులకి లబ్ధి చేకూర్చే అవకాశాలు లేకపోలేదని అంటారు. ఈ గృహలక్ష్మి పథకంలో ప్రజాప్రతినిధుల జోక్యం లేకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. తక్షణమే అధికారులు అధికార పార్టీ నేతలకు లొంగకుండా గృహ లక్ష్మీ పథకం కింద దరఖాస్తు చేసుకున్న నిజమైన నిరుపేదలకు లబ్ధి చేకూర్చే విధంగా సర్వే సమగ్రంగా నిర్వహించాలని అన్నారు.

# వధూవరులను ఆశీర్వదించిన శాసనమండలి సభ్యులు మర్రి రాజశేఖర్



**శుభ తెలంగాణ ::**గుంటూరు నగరంలోని అమరావతి రోడ్డు లో గల శ్రీరస్తు కళ్యాణ మండపంలో జరిగిన యన్నా రంగారెడ్డి గారి కుమారుడి నిశ్చితార్థ వేడుకకు హాజరై కాబోయే వధూవరులు అజయ్ గౌతమ్ సమన్విత లను ఆశీర్వదించిన గౌరవ శాసనమండలి సభ్యులు మర్రి రాజశేఖర్

Edited, Printed, Published & Owned by Sri ChandraShekar.Corporate Office : Rama Krishna Publications, D. No: 8-3-319/8,Flat No:304 Prasanthiram Towers, Ameerpet, Hyderabad, Telangana- 35, India.RNI-TELTEL/2017/72695,Editor :ChandraShekar.Cell :7799911110.Email:subhatelangana@gmail. com